## సిఎం కేసీఆర్‌తోనే పంచాయతీరాజ్‌శాఖ బలోపేతం




16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 17, మే, 2023 16 పేజీలు


# మొక్కజొన్న రైతు కన్నీరు తుడిచేదెవరో



వివరాలు 2లో..

**కొనుగోలు కేంద్రాల్లో కొనలేమంటున్న అధికారులు**

**మార్కెట్‌కు తరలిస్తే నాణ్యత పేరుతో తక్కువ ధరకు విక్రయాలు**

**ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయని అధికార యంత్రాంగం**

**దిక్కుతోచని స్థితిలో రైతులు**

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

ఎండనకా.. వాననకా ఆరుగాలం కష్టించి మొక్కజొన్న సాగుచేసిన రైతు పంట చేతికొచ్చిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు జరుపాలంటే నాణ్యత లోపం ఉందంటూ అధికారులు మొక్కజొన్నలను కొనుగోలు చేయడంలేదు. ఒక పక్క ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యంతోపాటు మొక్కజొన్న ఇతర వాణిజ్య పంటలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధరకు విక్రయాలు జరుపాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతర్ చేస్తూ అధికారులు మొక్కజొన్నను కోనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొస్తే గత కొద్దిరోజుల క్రితం వచ్చిన గాలివానకు మొక్కజొన్న గింజలు తడిసి మొలకెత్తి నల్లపు రంగుతో పుచ్చిపోయాయని అనేక సాకులు చెప్పి కొనుగోలు చేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు.

**కొడిశల కుంటలో రైతుల పరిస్థితి దయనీయం**

**50 కిలోలకు బదులుగా 51 కిలో 500 గ్రా తూకం**

**క్వింటాలు మొక్కజొన్న లకు మూడు కిలోలు అధికం**

ములుగు, ప్రభాతవార్త :

మొక్కజొన్న రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ములుగు మండలంలోని కొడిశల కుంట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. క్వింటాలు ఒక్కంటికి మూడు కిలోలు అదనంగా పెట్టడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇదేమని ప్రశ్నించిన రైతులకు ఇదింతేనని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అంటుండటంతో రైతులు నిస్సహాయులవుతున్నారు.

## సిహెచ్‌సిలో పేషంట్ల పడిగాపులు



**సమయానికి ప్రారంభం కాని ఓపి**

2లో..

గూడూరు, ప్రభాతవార్త

గూడూరు సిహెచ్‌సిలో నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ఓపి సమయానికి డాక్టర్లు ఎవరు లేక గంటన్నర ఆలస్యం కావడంతో పేషంట్లు డాక్టర్ల కోసం పడిగాపులు పడిన సంఘటన మంగళవారం జరిగింది.

## వైద్యం వికటించి బాలింత మృతి



2లో..



**శోక సముద్రంలో కుటుంబ సభ్యులు**

**వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతదేహంతో రాస్తారోకో**

**భారీగా మోహరించిన పోలీసు బలగాలు**

మరిపెడ, ప్రభాతవార్త

పురిటినొప్పులతో ప్రభుత్వ దవాఖానకు వచ్చి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి బిడ్డ కళ్లు తెరువకముందే తల్లి మృత్యు ఒడిలోకి చేరిన విషాదకర సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది.




# మొక్కజొన్న రైతు కన్నీరు తుడిచేదెవరు

(మొదటి పేజీ తరువాయి..)

ఇది ఇలా ఉండగా రైతు తెచ్చిన మొక్కజొన్న పంటను ఎం చేయాలో తోచక వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొస్తే అక్కడ కూడా వ్యాపారస్థులు ప్రభుత్వం కల్పించిన కనీస మద్ధతు ధర రూ.1962లకు కొనుగోలు చేయకుండా వివిధ రకాల కారణాలు చెప్పి తక్కువ ధరలకు క్వింటాల్ చొప్పున మొక్కజొన్నను కొనుగొలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగైతే రైతు రానున్న రోజుల్లో వ్యవసాయాన్ని సాగుచేసి పంటలు పండించడం కష్టంగా ఉంటుందని పంటసాగు కోసం అప్పులు తెచ్చి పంట పండిస్తే అమ్ముకుందామని కొనుగోలు కేంద్రంతోపాటు మార్కెట్‌కు తీసుకెళ్తే మొక్కజొన్న విక్రయాలు జరుపకుంటే తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని ఆవేదన చెందుతున్నారు. కొంతమంది రైతులు ఎకరాల కొద్ది మొక్కజొన్నను సాగుచేస్తే అది ఇప్పుడు కొనుగోలు చేయమని అధికారులు చెప్పడం సరైంది కాదని రైతులు అంటున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ మండలంలోని మొక్కజొన్న సాగు అయ్యే ప్రాంతాలైన అమనగల్, ముడుపుగల్, కంబాలపల్లి, మొట్లతండ, వేంనూరు, లక్ష్మిపురం, బమాండ్లపల్లి ఇలా చెప్పుకుంటూ పోతే మిగతా గ్రామాలతోపాటు తండాలల్లో ఈసారి రైతులు మొక్కజొన్న సాగును భారీమొత్తంలో సాగుచేశారు. కొనుగోలు కేంద్రాలు గ్రామాలల్లో ఏర్పాటు చేసినప్పుడు ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు రైతు పండించిన ప్రతి పంటగింజను ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతుధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని రైతు ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకోచ్చే సమయంలో పూర్తిస్థాయిలో ఎండబెట్టి తేమలేకుండా నాణ్యతతో ఉండేవిధంగా చేసి తీసుకరావాలని చెపుతే ప్రకృతి వైఫల్యాలతో గాలివానకు చేతికొచ్చిన పంట ధాన్యం తడిసిముద్దైతే ఆ ధాన్యాన్ని కొనోగోలు చేయమని చెప్పడం ఎంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుపండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు జరుపాలని కోరుతున్నారు.

## మొక్కజొన్న రైతులను దోపిడి చేస్తున్న కొనుగోలు కేంద్రం


(మొదటి పేజీ తరువాయి..)

50 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 50 కిలోల 500 గ్రాములు తూకం వేస్తున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అదనంగా మూడు కిలోలు క్వింటాలుకు తూకం వేస్తుండటంతో రైతులు క్వింటాలుకు రూ. 60 లు నష్టపోతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వెళితే వారు సైతం తమను దోచుకుంటున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం మొక్కజొన్న రైతులకు క్వింటాలుకు రూ. 1962 లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే బయట వ్యాపారులు క్వింటాలుకు రూ. 1800 నుండి రూ. 1900 లు వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మూడు కిలోల ధర రూ. 60 లు తీసివేస్తే రూ. 1900 లు మాత్రమే వస్తుంది. మళ్లీ ఇందులో హమాలీ చార్జీలు క్వింటాలుకు రూ. 30 లు తీసుకుంటున్నారు. రైతుల నిస్సహాయతను ఆసరాగా చేసుకొని హమాలీ చార్జీలు కూడా రైతుల వద్దనే వసూలు చేస్తున్నారు. దీనితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ఒక క్వింటాలు మొత్తం రూ. 90 వరకు పోతే ఇక మాకు వచ్చేది అంతంతేనని రైతులు పేర్కొంటున్నారు. దీనిని బట్టిచూస్తే పేరుకే ప్రభుత్వం



కొనుగోలు కేంద్రాలని, నిబంధనలమేరకు కొనుగోలు చేయాల్సిన కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమను నిండా ముంచుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన మొక్కజొన్న పంటను అమ్ముకోవడంలో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వారు తెలిపారు. ఇప్పటికైన జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే 3 కిలోలు అధికంగా తూకం పెట్టకుండా చూడాలని, అలాగే హమాలీ చార్జీలు వసూలు చేయకుండా నియంత్రించాలని రైతులు పేర్కొంటున్నారు.

# సిహెచ్‌సిలో పేషంట్ల పడిగాపులు



(మొదటి పేజీ తరువాయి..)

ఆసుపత్రికి వచ్చిన వారిలో మండలంలోని మట్టెవాడ ప్రాంతానికి చెందిన పేషంట్లు కూడా ఉండగా 10.30 గంటలైనా ఆసుపత్రిలో డార్టర్లు లేని పరిస్థితిని వెంటనే జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం ధృష్టికి తెచ్చారు. విశయం తెలుసుకున్న కాసిం హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి అక్కడి పరిస్థితిని చూసి ఆశ్చర్యానికి గురయ్యాడు. ఓపి వద్ద పేషంట్లు క్యూలో ఉండగా ఓపి విభాగంలో డాక్టర్లు ఎవరు లేక కుర్చీలు ఖాళీగా కనిపించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్నతో ఫోన్‌లో మాట్లాడారు. అప్పటికే ఆయన మహబూబాబాద్ నుండి బయలుదేరగా ఆసుపత్రికి చేరుకొని దంత వైద్యుడు భరత్‌రెడ్డితో కలిసి పెషంట్లను పరీక్షించారు. ఓపి డ్యూటీ చేయాల్సిన వైద్యులు సమయానికి రాకపోవడంతో ఈ పరిస్థితి చోటు చేసుకున్నట్లు సూపరిండెంట్ జడ్పీకోఆప్షన్ సభ ్యుడు కాసింకు వివరించినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఉన్న గూడూరు ఆసుపత్రి నిర్వహణ కొన్ని సందర్భాలో వివాదాస్పదమవుతున్నది. ఈ ఆసుప త్రిలో విధులు నిర్వహించేందుకు వస్తున్న డాక్టర్లు వచ్చిన కొద్ది రోజులకే పదోన్నతులు, కౌన్సిలింగ్‌ల పేరుతో తిరిగి వెళుతుండడంతో సర్కారు వైద్యం ఇక్కడ ఇబ్బందికరంగా మారుతున్నది. ప్రధానంగా డాక్టర్లే కాకుండా దాదాపు సిబ్బంది అంతా కూడా షటిల్ సర్వీస్ చేస్తున్న వ్యవహారం కూడా ఈ పరిస్థితిని తెచ్చిపెడుతున్నది. ఈ మధ్య కాలంలో కొన్ని సందర్భాల్లో డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా పేషంట్లను చూడడంలో నిర్లక్ష ్యం చోటు చేసుకున్న సంఘటనలు వివాదానికి దారి తీసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య అధికంగా ఉంటున్న పరిస్థితుల్లో ఓపి ఆలస్యం జరిగితే తోపులాటలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఒకోసారి ఇన్‌పేషంట్ విభాగంలో రోగుల రద్దీ కారనంగా ఒకే బెడ్‌పై ఇద్దరిని, ముగ్గురిని కూడా ఉంచి వైద్య అందిస్తున్న పరిస్థితులు ఉంటున్నాయి. ఆసుప త్రి నిర్వహణకు భారీ భవన సముదాయంతో పాటు అన్ని రకాల ఇక్విప్‌మెంట్‌తో పాటు ఒక ఆక్సిజన్ ప్లాంటే ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నప్పటికీ వైద్య సేవలకు సంబంధించి అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్న ఇలాంటి నిర్లక్ష ్య ధోరణులు ఆసుపత్రి మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఓపి ఆలస్యం కావడానికి కారణాలేవైనా వైద్యుల మధ్య సమన ్వయ లోపం వల్ల ఇలాంటివి జరుగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్ అరెస్టు

కొత్తగూడెం క్రైం, మే 16 – ప్రభాతవార్త:

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్‌ను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ వినిత్ మాట్లాడుతూ... దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక అనుమానితున్ని పట్టుకొని విచారించగా అతను నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్ కొరియర్‌గా నిర్ధారణ అయిందని అన్నారు. ఒరిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా పొడియా గ్రామానికి చెందిన కపిల్ రాయ్ వద్ద నుంచి జెలిటిన్ స్టిక్స్ 10, డిటోనేటర్లు 10, ఎయిర్‌గన్ 1, రంపం మెషిన్ 1, డ్రిల్ మిషన్1, నగదు రూ.45 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే అనేక మంది నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని గ్రహించి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, మావోయిస్టు పార్టీ నుంచి బయటికి వచ్చేస్తున్నారని, సమీపంలోని పోలీస్ స్టేషన్లు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోతున్నారని అన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన బాషిబంగు నాగయ్య-లక్ష్మి దంపతుల రెండవ కూతురు భాగ్యలక్ష్మి(23)ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామానికి చెందిన వద్దూరి వెంకటేష్‌తో గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వీరికి 2సంవత్సరాల బాబు ఉన్నాడు. మళ్లీ గర్భందాల్చడంతో పురిటినొప్పులతో బాధపడుతుండగా భాగ్యలక్ష్మిని మరిపెడ పిహెచ్‌సికి తీసుకొచ్చారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి చిన్న సిజెరియన్ చేసి సుఖ ప్రసవం చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. కొంత సమయం తర్వాత అధిక రక్తస్రావం కావడంతో మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి బాలింతను తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించగా హుటాహుటిన 108వాహనంలో తరలిస్తుండగా మార్గమద్యలో బాలింత మృతిచెందింది. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి అప్పుడే బాలింత మృతిచెందిందని నిర్ధారించారు. ప్రసావం అనంతరం సకాలంలో వైద్యం అందించక వైద్యుల నిర్లక్ష్యంతో నా బార్య మృతిచెందిందని భర్త వెంకటేష్, బంధువులు మృతదేహంతో ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై మూడు గంటలపాటు ఆందోళన చెపట్టారు. బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మార్పిఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. భారీగా పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని ఎంత నచ్చచెప్పినా ఆందోళనకారులు వినకపోవడంతో వారిరువురి మద్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇరువైపుల భారీగా వాహనాలు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. సిఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టగా ఉద్రిక్తత నెలకొనడంతో వాహనాలలో వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి శాంతింపజేశారు. మృతదేహాన్ని సైతం పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో ప్రజలు పోలీసుల జులుంపై ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందాలి




కొత్తగూడెం లీగల్, మే 16 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదాబాద్ వారు ప్రవేశపెట్టిన దిశ స్కీంలో భాగంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులు తదితర అంశాల పట్ల ప్రజలకు చైతన్యం కలిగించడం కోసం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి భానుమతి పాలొనగని మాట్లాడుతూ... ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్‌రావు, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ 49, 50, 58వ డివిజన్‌లలో మంగళవారం సాయంత్రం సుడా నిధులు రూ.90లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొరెపల్లి శ్వేత, రాపర్తి శరత్, 49,50,58 డివిజన్ల ముఖ్య నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఉటుకురి రవికాంత్, మన్నే వెంకట్ రమణ, రంగచారి, పల నాగేశ్వరరావు, గంట భీమయ్య, గోరంట్ల రవి, మహేష్, రామయ్య, మందలు ప్రవీణ్, గుమ్మడి రామకృష్ణ చారి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ రంగారావు, స్వరూప రాణి, కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేకు వినతి

**చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ వీఆర్ఏలు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మెమోరాండం అందించారు. వీఆర్ఏలలో అర్హులైన వారికి ప్రమోషన్లు, పే స్కేల్, 55 సంవత్సరాలు పైబడిన వారికి వారసత్వ ఉద్యోగాలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పలుమార్లు హామి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే హామీలు ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయి. దీంతో వీఆర్ఏలు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్దికి అందించి తమ సమస్యలు విన్నవించుకున్నారు. తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిమాండ్లు నెరవేరేలా సహకరించాలని వారు ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, శోభ, స్రవంతి, అశోక్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**నెక్కొండ, మే 16, ప్రభాతవార్త**

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు గాయాల పాలైన సంఘటన నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యులు తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం బంజారుపల్లి గ్రామానికి చెందిన జనగారం వీరస్వామిగౌడ్ తన గీత వృత్తిలో భాగంగా తాటి వనంలోకి వెళ్లి తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు జారి క్రింద పడ్డాడు. దీంతో నడుము, కాలు, విరగడం జరిగింది. తీవ్ర గాయాలైన వీరస్వామిగౌడ్‌ను తోటి కార్మికులు చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు.

గీత కార్మికుడిని ఆదుకోవాలి: రమేష్‌గౌడ్..

ప్రమాధవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలైన వీరస్వామిగౌడ్‌ను ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీతాకార్మిక సంఘం నాయకులు, గీతాకార్మికులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



**చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త**

చెన్నారావుపేట పోలీసులు మంగళవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారిపై ఈ తనిఖీలు కొనసాగించారు. వాహనాలను ఆపి వారి వద్ద గుర్తింపు పొందిన పలు రకాల దృవీకరణ పత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అలాగే గతంలో జరిమానా విధించిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అలాగే హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వామనాలు నడపడం ప్రమాధకరమన్నారు. వాహనదారులు అప్రమత్తంగా లేనిచో చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది ఎల్లయ్య, క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న సీఎం కప్ క్రీడాపోటీలు



**చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కప్ క్రీడాపోటీలు మండలంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ క్రీడాపోటీలు స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు పలు విభాగాల్లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కాగా కబడ్డీ విభాగంలో పాపయ్యపేట ప్రథమ, ఉప్పరపల్లి ద్వితీయ, ఖోఖోలో జల్లి ప్రథమ, ధర్మతండా ద్వితీయ, వాలిబాల్ విభాగంలో పాపయ్యపేట ప్రథమ, ధర్మతండా ద్వితీయ స్థానంలో నిలిచాయని ఎంపిడివో భారతి తెలిపారు. మిగతా విభాగాల్లో పోటీలు మూడో రోజు కొనసాగుతున్నాయని అనంతరం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి సభ్యులు

**నెక్కొండ, మే 16, ప్రభాతవార్త**



నెక్కొండ మండలంలో దూద్యతండాలో మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ లకావత్ లక్ష్మన్ అనారోగ్యంతో మృతిచెందగా ప్రార్ధీవ దేహానికి పిసిసి డైరెక్టర్ డోర్నకల్ ఇంచార్జి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

### -లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

**కురవి, మే16, ప్రభాతవార్త**



మండలంలోని లింగ్యతండా క్రాస్‌రోడ్డు వద్ద లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై రాము కథనం ప్రకారం.. మండలంలోని లింగ్యాతండాకు చెందిన భూక్య బీమానాయక్(40) ఉదయం తన టివిఎస్ ఎక్సెల్ మీద కురవి మండలకేంద్రానికి వెళ్లి పనులు చూసుకొని తిరిగి వస్తున్న క్రమంలో లింగ్యాతండా క్రాస్‌రోడ్డు వద్ద మరిపెడ నుండి మహబూబాబాద్ వెళ్తున్న టిఎస్ 04యుఎ9009 నెంబరు గల లారీ వెనుకనుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి బార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతని భార్య విజయ పిర్యాదు మృతదేహాన్ని మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

## ఓఎస్‌డి ఆఫీస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**ములుగు, మే 16, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఓఎస్‌డి విభాగం పనితీరును జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మంగళవారం తనిఖీ చేశారు. ఎక్స్‌ప్లోసివ్స్ ను కనిపెట్టడంలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ యొక్క విధి విధానాలను పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ముమ్మర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. డాగ్ మెయింటెనెన్స్‌ను సరిగా ఉండాలని, హ్యాండ్లర్ కు ఆదేశించారు. ఆపరేషన్స్ విభాగం యొక్క బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు మావోయిస్టులు అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఉక్కుపాదంతో అనిచే విధంగా ఎస్పి ఓఎస్‌డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, ఆర్.ఐ ఆపరేషన్స్ కిరణ్, ఆర్ఎస్ఐ గోపీచంద్, ఆర్ఎస్ఐ అశోక్, ఎస్ఐ సురరేష్, బాంబు స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాల్‌నగర్‌లో దగ్ధమైన మొక్కజొన్న పంట

### రూ. 15 లక్షల పంట నష్టం

### కన్నీరు మున్నీరైన రైతులు



**ములుగు, మే 16, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని భూపాల్ నగర్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట, వరిపంట, టేకుతోట, డ్రిప్పు పైపులకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన అలువాల ప్రతాప్ 3 ఎకరాల మొక్కజొన్న, గొర్రె భద్రయ్యకు చెందిన ఎకరంన్నర మొక్కజొన్న, పత్తిపాక కుమార్‌కు చెందిన రెండు ఎకరాల టేకుతోట, 20 గుంటల వరి పంటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైంది. మధ్యాహ్నం సమయం కావడంతో తీవ్రమైన ఎండ ఉండటంతో రైతులు ఎవరు పంట చేను దగ్గర లేకపోవడంతో ప్రమాదం ఎలా జరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది. చేతికి అందిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు. నలుగురు రైతులకు చెందిన పంట నష్టం సుమారు రూ. 15 లక్షలు ఉంటుందని బాధితులు పేర్కొంటున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వేజ్‌బోర్డు జాప్యంతో కార్మికులకు నష్టం




**కోల్‌బెల్ట్, మే16, ప్రభాతవార్త**

వేజ్‌బోర్డు జాప్యంతో పాటు డీపీ గైడ్‌లైన్స్ మూలంగా అధికారులకు, కార్మికులకు మధ్య వేతనాల వ్యత్యాసం వస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) మంద నరసింహారావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను కలిసి మాట్లాడారు. ఇప్పటికే వేజ్‌బోర్డు పరిష్కారం కావల్సి ఉండగా జాప్యం జరగటం వలన కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల విషయంలో నష్టం జరుగుతుందన్నారు. కోలిండియా యాజమాన్యం పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహించి వేతన ఒప్పందాను అమలు చేయాలన్నారు. మరో వైపు కోలిండియా పరిధిలోని కోల్‌బ్లాక్‌లను వేలం వేయటం కోసం బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కార్పోరేట్లకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి చట్టబద్ధత లేని లేబర్‌కోడ్‌లను తయారు చేసి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ విషయంలో కార్మిక వర్గం దృష్టి సారించాలన్నారు. ఆదాయవుపన్నును రద్దు చేయకుండా కోలిండియాలో అలవెన్స్‌లను సింగరేణిలో అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణిలో మారుపేర్ల విషయంలో యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు బకాయి పడిన మొత్తంను తక్షణమే చెల్లించాలని, దేశంలోని బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని కోరారు. కోలిండియాలో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు టన్నుకు 4500 మించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని, అదాని ఉత్పత్తి చేసే బొగ్గును 18 వేలకు కొనుగోలు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య, నాయకులు కంచ అయిలయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు...!

**-అల్లాడుతున్న ప్రజలు**
**-అత్యధిక ఉష్ణోగ్రలు నమోదు**
**-కర్ఫ్యూను తలపిస్తున్న రహదారులు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 16ః** భానుడి ప్రకోపానికి ప్రజలు అల్లాడుతున్నారు. మంట గాడ్పులు, మండుతున్న ఎండలకు పినపాక నియోజకవర్గం నిప్పుల కుంపటిలా తయారైంది. మండుటెండలు, వడగాల్పులతో జనం అతలాకుతలం అవుతున్నారు. పినపాక నియోజకవర్గంలో మంగళవారం ఉష్ణోగ్రలు సుమారు 47 డిగ్రీల వరకు చేరువ అవడంతో ప్రజలు ఎండవేడిమికి తట్టుకోలేక అల్లాడిపోయారు. ఇళ్లలోంచి నుంచి జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. వృద్దులు, పిల్లలు, మహిళల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ఎక్కువ శాతం జనం గ్రామాల్లో, పట్టణాల్లో కూలర్లు, ఏసీల వద్ద కోర్చుని సేద తీరుతున్నారు. ఉదయం 7 గంటల నుండి సూర్య ప్రతాపం విలయతాండవం చేస్తుండటంతో రహదారులన్నీ నిర్మాన్యుంగా మారి కర్ఫ్యూని తలపిస్తున్నాయి. ఇళ్లలో జనం ఉండలేని పరిస్థితి. ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం జనం కనిపించడం లేదు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎండవేడిమి అధికంగా ఉండటంతో ప్రజలు బయటకు రావడానికి బయపడుతున్నారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప జనం బయటకు రావడం లేదు. వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు ప్రజలు కొబ్బరి బోండాలు, జ్యూస్ స్టాల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీంతో శీతలపానియం వ్యాపారాలు పెరిగాయి. మధ్యాహ్నం వేడి గాలి, ఉక్కపోతకు తట్టుకోలేక ప్రజలు తల్లడిల్లుతున్నారు. రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహనదారులు వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ముఖాలకు, తలపైన టవల్స్ చుట్టుకుని వెళ్తున్నారు. మంట గాలులు రాత్రి వరకు వీస్తూనే ఉన్నాయి. ప్రజలు కూలర్లకు, ఏసీలు, ఫ్యాన్లకు అతుక్కుపోతున్నారు. ఈ మండు వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరో నాలుగు, ఐదు రోజులు ఎండ తీవ్రత ఇలానే ఉండవచ్చునని పలువురు పేర్కొంటున్నారు.

# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్ అరెస్టు

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**




**కొత్తగూడెం క్రైం, మే 16 - ప్రభాతవార్త:**

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్‌ను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ వినిత్ మాట్లాడుతూ... దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక అనుమానితున్ని పట్టుకొని విచారించగా అతను నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్ కొరియర్‌గా నిర్ధారణ అయిందని అన్నారు. ఒరిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా పాడియా గ్రామానికి చెందిన కపిల్ రాయ్ వద్ద నుంచి జెలిటిన్ స్టిక్స్ 10, డిటోనేటర్లు 10, ఎయిర్‌గన్ 1, రంపం మెషిన్ 1, డ్రిల్ మిషన్1, నగదు రూ.45 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే అనేక మంది నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని గ్రహించి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, మావోయిస్టు పార్టీ నుంచి బయటికి వచ్చేస్తున్నారని, సమీపంలోని పోలీస్ స్టేషన్లు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోతున్నారని అన్నారు.







# భూపాలపల్లి బస్‌డిపో వైఖరి మారాలి

**భూపాలపల్లి, మే16, ప్రభాతవార్త**

పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొన సాగించిన పల్లె వెలుగు బస్సులను బిఆర్ఎస్ ప్రభుత్వం అందినకాడికి దోచుకోవా లనే ఉద్దేశ్యంతో వాటికి ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి నడిపిస్తున్నారని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ అన్నారు. పట్టణంలో మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అతి తక్కువ చార్జీలతో నడిపించిన పల్లె వెలుగు బస్ సర్వీస్‌లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి పేదలను దోచు కుంటున్నారని, ఈ దోపిడిపై హెచ్ ఆర్‌సికి వెళ్లి పిర్యాదు చేస్తామని ప్రకటించారు. భూపాలపల్లి బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన సదూపాయాలు, సౌకర్యాలు లేవని, కనీసం బస్ సర్వీస్‌లు రాకపోకల సమయ సూచిక బోర్డులు ఏర్పాటు చేయ లేదని, అంబేద్కర్ విగ్రహం వద్ద వేచిఉండే ప్రయాణికులకు భద్రత లేకుండా పోయిందని, బస్ షెల్టర్ సైతం లేనందున వానకు తడిచి, ఎండకు ఎండి, చలికి వణకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా నడిపిస్తున్న సూపర్ లగ్జరీ బస్‌ల సమయ సూచికలను ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు నివసించే కాలనీలకు బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేయాలని రాజేందర్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఇస్లావత్ దేవన్, అజ్మీర జంపయ్య, మహేష్‌రెడ్డి, రాంచంద్రయ్య, బేతెల్లి మధుకర్‌రెడ్డి, పిప్పాల రాజేందర్, బౌతు రాజేష్, కాగితోజు రమణాచారి, రాజి రెడ్డి, ఉస్మాన్, రాములునాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందాలి




**కొత్తగూడెం లీగల్, మే 16 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదాబాద్ వారు ప్రవేశపెట్టిన దిశ స్కీంలో భాగంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులు తదితర అంశాల పట్ల ప్రజలకు చైతన్యం కలిగించడం కోసం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి భానుమతి పాలొనగని మాట్లాడుతూ... ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్‌రావు, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, మే16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం కేయూ బోటని, జువాలజీ డిపార్ట్‌మెంట్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ డాక్టర్ మధుకర్‌రావు, ప్రసాద్, డా.రవికుమార్, జరుపుల చందులాల్, డా.నరసింహులు, గడ్డం కృష్ణ, డా.రాధిక, డా.వినీత, డా.కొమురయ్య, డా.నరసింహులు, చీకటి శ్రీనివాస్, మంజుల, కిషన్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్‌బ్రహ్మయ్య, డాక్టర్ సుచరితపాల్, డాక్టర్ భాగ్య, డాక్టర్‌సుజాత, డాక్టర్ వీణ, డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, విజయ్‌కుమార్, అనిల్‌కుమార్ ,దయాకర్ శశిధర్ పాల్గొన్నారు.



## ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు-పరకాల ఏసిపి శివరామయ్య

**నడికూడ,ప్రభాతవార్త:** యువతీ యువకుల ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని పరకాల ఏసిపి శివరామయ్య అన్నారు.మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నడికూడ మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించగా ఏసిపి శివరామయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పిటిసి కొడెపాక సుమలత, ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్, ఎమ్మార్వో మహేందర్, పరకాల సీఐ కిషన్, ఎస్సై శివక్రిష్ణ, వైద్యాదికారులు, ఆశావర్కర్లు, స్థానిక సర్పంచ్ ఊర రవిదంర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఎడ్యుకేషన్ కేయూ, మే16 ప్రభాతవార్త :** కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత స్కాలర్స్ అండ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ సంస్కృత యూనివర్శిటీ ప్రకటించినందుకు యావత్ సంస్కృత భాషా ప్రేమికులు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2009లో మెదక్ కొలిచెర్లలో సంస్కృత సాహిత సదస్సులు నిర్వహించారు. అప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు సంస్కృత యూనివర్శిటీ ఏర్పాటు చేశామని హామీలు ఇచ్చారు. కానీ అవి హామీల వరకు మాత్రమే పరిమితమయ్యాయి అని సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని సాహిత్యంపైన ఉన్నటువంటి మక్కువతో మహాకవి మల్లినాథ సూరి పేరుతో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశానని ప్రకటించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలంగాణ సంస్కృత స్కాలర్స్ అండ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగానాయక్ అన్నారు.

సంస్కృత విద్యార్థులు, ఉపాధ్యాయులు సంస్కృత అభిమానులు, భాషా ప్రేమికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంస్కృత పరిశోధకులు ప్రకాష్, శేఖర్, భానుప్రసాద్,అశోక్, నాగరాజు, రాజేష్, సంస్కృత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీఎం సూపరిండెంట్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ జవహర్‌లాల్

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి గోర్ బంజారు సంఘాలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** ఎంజిఎం సూపరిండెంట్ డా.చంద్రశేఖర్‌ను వెంటనే అరెస్టు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బంజారా సంఘాలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ మెంబర్ నూనావత్ జవహర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన ఎంజీఎం ఆసుపత్రిలో దుగ్గొండి మండలం నా.ఈనపల్లి గ్రామానికి చెందిన కాసు రాములు యాదవ్ అనే వ్యక్తి మరణించగా సానుభూతి తెలిపేందుకు వెల్లిన అజ్మీరా వెంకట్, మాలోతు విజయ్, గుగులోతు తిరుపతిలపై సూపరిండెంట్ కులం పేరుతో దుర్భాషలాడినందుకు గాను గోర్ బంజారా బిడ్డలు ఎంజిఎం సూపరిండెంట్ చంద్రశేఖర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు మట్వాడ పోలీస్టేషన్ కేసు నమోదు చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాదావత్ బాలాజీనాయక్, కార్యదర్శి నూనావత్ రవీందర్, వినేష్, కిషన్‌నాయక్, లోక్ వినోదనాయక్, రాజు, వసంత, భాస్కర్, ఫణి, అజ్మీర శ్రీనివాస్, తిరుపతి, సునీల్, ప్రదీప్, వెంకట్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులుగా గారే జయరాజు

**పర్వతగిరి, మే 16, ప్రభాతవార్త**

జాతీయ మానవ హక్కుల కమటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి పర్వతగిరి మండల శాఖ అధ్యక్షుడిగా గారే జయరాజును నియమించామని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గూడూరు మాంచాలక్క తెలిపారు.మంగళవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు సౌరం జితేందర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ నియామక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మండల నూతన కమిటీని ప్రకటించారు.అధ్యక్షునిగా గారే జయరాజు, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా కాసర్ల రాజు, సంయుక్త కార్యదర్శి బానోతు రమేష్, ప్రచార కార్యదర్శి భూక్య ప్రవీణ్, ఈసి మెంబర్లుగా మచ్చ రవి, భార్గవ్, పాషా, ప్రణీత్‌లను నియమించారు.ఈ సందర్భంగా మాంచాలక్క మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జాతీయ మానవ హక్కుల కమిటీ స్థాపించబడిందని ఆమె స్పష్టం చేశారు.రాష్ట్ర ఈసీ మెంబర్ గొరపుడి భాస్కర్ రావు,హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బాలినే లక్ష్మి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి గుణదల మురళి మోహన్, మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజనల్ తో ప్రొటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిస్కారం కోసం మా ఎన్‌హెచ్‌ఆర్‌సి ముందుండి పోరాడుతుందని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు ప్రదాన కార్యదర్శి జయరాజు, వంశీకృష్ణలు మాట్లాడుతూ తమకు అప్పగించిన ఈ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని,మండలంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గాన్ని పలువురు సామాజిక ఉద్యమకారులు ఆర్టిఐ కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థిని సన్మానించిన ఎంపిపి



**రాయపర్తి, మే 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పదవ తరగతి ఫలితాలలో మండల ఫస్ట్ ర్యాంకర్స్ సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని గజ్జెవెల్లి నవ్యశ్రీ జీపీఏ 9.7 మంగళవారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి విద్యార్థిని ఘనంగా సన్మానించారు. అనంతరం 1016 రూపాయల నగదును బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడివో జీ.కిషన్, విద్యాధికారి నోముల రంగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు రెంట గోవర్ధన్‌రెడ్డి, కొండాపురం సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, మే 16, ప్రభాతవార్త**

ఇటీవల వెలువడిన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్న నర్సంపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మంగళ వారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోపా వారి ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందించి, వారిని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దబడుతున్న సందర్భంగా నూతనంగా అనేక గురుకుల పాఠశాలలు మంజూరు చేయించడం తోపాటు వాటిని ఉన్నత స్థాయి విద్య కొరకు అప్‌గ్రేడేషన్ కూడా చేయడం జరిగిందన్నారు. కుల వృత్తినే జీవనాధారంగా నమ్ముకొని బ్రతుకుతున్న అనేక సామాజిక వర్గాలకు చెందిన బిడ్డలు నేడు ఉన్నత చదువులు దిశగా




పయనించడమే గాక మంచి మార్కులు సాధించడంలో సత్తా చాటడం ఎంతో గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తిలో అన్ని రంగాల్లో రాణించాలని అందుకు సంబంధించిన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజక వర్గానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు గోనెల భిక్షపతి, మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలి దేవేందర్, కాకాతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ గుండాల మదన్ కుమార్, బైరబోయిన ఐలేష్, గుంట చంద్రశేఖర్, తూటి శ్రీనివాస్, పెండెం యాదగిరి, పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**నల్లబెల్లి, మే 16, ప్రభాతవార్త**

138 కోట్ల దేశ జనాభాకు నిత్యం అన్నంపెట్టే అన్నదాతలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఉండటంతో రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని జిల్లా రైతు సంఘం నాయకుడు కారబోయిన కుమారస్వామి, పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం కౌన్సిల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాటను ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాదాకరమన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయడమే కాక నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఏర్పాటు చేసిన కమిటీలో అధ్యక్షులు కే.వీరాచారి, కాల్‌నాయక్, గంగర బోయిన లింగయ్య, గాదె మోహన్‌రెడ్డితో పాటు తదితరులను ఎన్నుకున్నారు. వచ్చే నెల 7 నుండి పదివరకు వరంగల్ ఉమ్మడి జిల్లాల రైతు సంఘం ప్రతినిధులతో నల్లబెల్లి మండలంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఈ శిక్షణా తరగతులకు సుమారు 200 మంది రైతు ప్రతినిధులు వ్యవసాయ కార్మికులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్ పల్లె రవి, బొడిగె సమ్మయ్య, కట్ల రాములు, ఇట్టె సారయ్య, నర్సమ్మ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియ



**నర్సంపేట, మే 16, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణం యందు మంగళవారం ఉదయం సభ్యత రుసుము నమోదు ప్రక్రియ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ నేతృత్వంలో పట్టణంలో పలువైపుల సభ్యత్వ రుసుము నమోదు ప్రక్రియ చేయు కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు పురష్కరించుకుని భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ చందు చాలా చురుకుగా సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభించడం ఆనందకరం కుల బాంధవులు ప్రతి కుటుంబంలో ఒక్కరు 18 సంవత్సరాల పైబడిన వారు ఈ సభ్యత్వ నమోదుకు అర్హులు 100 రూపాయలు తాత్కాలిక నమోదు 1000 రూపాయలు శాశ్వత నమోదుకు రూపొందిస్తూ ముందస్తు పద్మశాలి ఐక్యత అభివృద్ధి కోసం కుల బాంధవులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్నే సర్వేషం, కుసుమ భద్రయ్య, కూచన శ్రీనివాస్ రావు, శ్రీరాముల శంకరయ్య, మెరుగు సాంబయ్య, గడ్డం రాజేందర్, కోదాటి గోపాలకృష్ణ, గాజుల రమేష్, శ్రీరాముల కోటేశ్వర్, పర్శ శ్రీధర్, శివానంద్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త**



క్రీడలతో స్నేహ భావం పెంపొందిస్తుందని నర్సంపేట రూరల్ సిఐ సూర్యప్రసాద్ ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మంగళవారం సీఎం కప్ ఆటలు రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుడ్యం పెంపొందిస్తుందన్నారు. ఆటలు భవిష్యత్తులో మంచి మార్గాన్ని చూపిస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కబడ్డీలో వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారులు కబడ్డీ మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. నాచినపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు కబడ్డీలో రెండో స్థానంలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ వీరన్న నాయక్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు, ఐలయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అంబులెన్స్ సర్వీసెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట మే 16, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ నర్సంపేట, గ్లోబల్ ఛాంపియన్ హైదరాబాద్ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్‌లోని మారుమూల గిరిజన మరియు కొత్తగూడెం ఏజెన్సీ గ్రామాల ప్రజల అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఏర్పాటు చేయబడిన అంబులెన్స్ సర్వీసెస్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా అంబులెన్స్‌ని నడిపి ప్రారంభించిన ఎమ్మెల్యే అనేక రకాల గొప్ప సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ నర్సంపేట కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ నర్సంపేట అధ్యక్షులు గుడిపూరి పవన్ కుమార్, సెక్రటరీ బాదం రంజిత్, రోటరీ బాధ్యులు వైద్య నాథ్, ఇరుకు కోటేశ్వరరావు, గోపు జయపాల్ రెడ్డి, కొమండ్ల భూపాల్ రావు, మెతే జయపాత్ రెడ్డి, నామాల సత్యనారాయణ, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కంది గోపాల్ రెడ్డి, సధాకర్, బక్కా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇట్టి అంబులెన్స్ వాహనాన్ని కొత్తగూడెం మండలం కోమట్లగూడెం గ్రామంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి చేతు మీదుగా అంబులెన్స్ సేవలు ఏజెన్సీలో ప్రారంభం కానున్నాయని రోటరీ బాధ్యులు తెలిపారు.

## ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జామ్ డేట్ పొడగించాలి



**నర్సంపేట, మే16, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జామ్ డేట్ పొడగించాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన అనంతరం ట్విట్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రసేనా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఎగ్జామ్ డేట్ మంగళవారంతో ముగించడంతో రాష్ట్రవ్యాప్తంగా చాలామంది విద్యార్థులు ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని కావున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సప్లమెంటరీ ఎగ్జామ్ డేట్ పొడగించి వారిని ఆదుకోవాల్సిందిగా ట్విట్టర్ ద్వారా తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రసేనారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ్, ప్రణీత, కావ్య, శ్రీలక్ష్మి, సునీత, భాగ్యశ్రీ, పల్లవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో వాటర్ ట్యాంక్ అపహరణ

**ఖానాపురం, మే 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల నీళ్ల ట్యాంకు అపహరణకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలిసిన వివరాల ప్రకారం మార్కెట్ యార్డు స్థలంలో నీటి అవసరాల నిమిత్తం 500ల లీటర్ల సామార్థ్యం గల నీళ్ల ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గత మూడు రోజుల క్రింద ఈ నీళ్ల ట్యాంక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని పోయినట్లు తెలిసింది. ఈ విషయమై మార్కెట్ సిబ్బందిని అడుగగా వాటర్ ట్యాంక్ పోయిన మాట వాస్తవమే అని ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఉపయోగపడే వస్తువులను ఇలా దొంగలించడంతో రైతులందరికి చెడ్డపేరు వస్తుందని మార్కెట్ అధికారులు గేట్లకు తాళం వేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయని ఇలా తాళం వేసినట్లయితే రైతులు ఇబ్బందులు పడుతారని రైతులు అన్నారు.

# దశదిన కర్మలకు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చేయూత

మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం బ్రహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పెరకలకుంట గ్రామం, నిమ్మగూడెం గ్రామాలకు చెందిన ఇటీవల మృతి చెందిన రెండు నిరుపేద కుటుంబాలను శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మంగళవారం కలిసి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెలితే బ్రహ్మణపల్లి గ్రామపంచాయితీ పరిధిలో గల పెరకలకుంట గ్రామానికి చెందిన కొక్కెర నర్సింహారావు(45) ఇటీవల రాజుపేట మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారి కుటుంబం విషాదంలో ఉంది. వారి కుటుంబ సభ్యులను శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించి, కుటుంబ సభ్యులకు దశదిన కర్మల నిమిత్తం 25 కెజిల బియ్యం, రూ.3వేలు నగదును అందజేశారు. తదనంతరం నిమ్మగూడెం గ్రామంకు చెందిన మద్దెల రాంబాబు(21) గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో భాద పడుతూ ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని కలిసి దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం, రూ.3వేలు నగదు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్, ట్రస్ట్ సభ్యులు అందజేశారు. శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ పేద కుటుంబాలకు, ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవులులా ఉండటం చాలా గొప్ప విషయం అని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు



మద్దెల రాజేందర్, మద్దెల సమ్మక్క, మద్దెల భూపతిరావు, చౌలం రేవంత్, మద్దెల వెంకటేశ్వర్లు, పోలెబోయిన రాంబాబు, కొమరం రవి, ఊసం శ్రీను, మద్దెల పొట్టయ్య, రాంబాబు, సర్వేషు, భూపతి, సురేష్, శ్రావణ్, సునీల్, వినోద్, రేవంత్, రాజశేఖర్, కొర్స సమ్మయ్య, వాసం ఎర్రయ్య, కొర్స రాంబాబు, చీమల అశోక్, పొంద్ర రంజిత్, పొంద్ర విష్ణు, డబ్బుల నిరంజన్, చీమల ప్రశాంత్, చీమల సాం, చీమల సురేష్, బాడిశ నాగేంద్రబాబు, సీమల ముసలయ్య, చీమల కాంతారావు, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, గుమ్ముల వీరాస్వామి, మునిగల మహేష్, కసుకుంట్ల నాగరాజు, బోడ ప్రవీణ్, కారం రాజేష్, డిజె వెంకట్, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని చాటుకున్న పలువురు ప్రోత్సాహకులు



గోవిందరావుపేట ప్రభాతవార్త: తెలంగాణ క్రీడ సంబురాలైన సీఎం కప్ క్రీడా పోటీలలో మండలం నుండి పలువురు ప్రోత్సాహకులు తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రెండవ రోజు సీఎం కప్ పోటీలను సీఎం కప్ మండలి చైర్మన్, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ.. సీఎం కప్ క్రీడల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించిన జట్లకు ఒక్కో జట్టుకు రూ.5వేలు చొప్పున రూ.15వేల ప్రోత్సాహకాన్ని మండలంలోని పసర పంచాయతీ రాంపూర్ గ్రామానికి చెందిన మెహర్ బ్రదర్స్ కాట్రగడ్డ సతీష్‌కుమార్, సుధీర్‌కుమార్‌లు అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా పసర పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై సిహెచ్.కరుణాకర్‌రావు తన వంతు క్రీడా స్ఫూర్తిగా ద్వితీయ బహుమతి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో విభాగాలకు రూ.3 వేల చొప్పున ఒక్కో జట్టుకు ఇచ్చేందుకు రూ.9 వేలు ప్రకటించడం జరిగింది. అంతేకాక తృతీయ బహుమతిగా జట్లకు రూ.2వేలు చొప్పున రూ.4వేలు ప్రోత్సాహకాన్ని అందించేందుకు మండల స్పెషల్ ఆఫీసర్, డిఆర్‌డిఓ నాగపద్మజ ముందుకు రావడం అందరం హర్షించదగ్గ విషయమని అన్నారు. నగదు క్రీడా ప్రోత్సాహకాలను ప్రకటించిన వారందరికీ శ్రీనివాసరెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## దివ్యాంగులకు చేయూత నివ్వాలి

### -పసర ఎస్సై సిహెచ్.కరుణాకర్‌రావు



గోవిందరావుపేట ప్రభాతవార్త: దివ్యాంగులకు మానవత్వంతో ప్రజలు చేయూత నివ్వాలని పసర ఎస్ఐ సిహెచ్. కర్ణాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బుస్సాపురం గ్రామంలో దివ్యాంగ దపంతుల బ్రతుకు దెరువు కోసం దాతలు నిర్మించిన కూల్ డ్రింక్ షాపును ఎస్ఐ కరుణాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కొమ్ము కోమల శ్రీనివాస్(భార్య భర్తలు ఇద్దరు దివ్యాంగులు) శివన్సీ కూల్ కూల్ డ్రింక్ జనరల్ స్టోర్‌ను దాతల సహాయంతో నిర్మించుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సంసాని మహేందర్‌రెడ్డి, నిమ్మగడ్డ సతీష్, యర్ర గడ్డ నాగేశ్వరరావు, ఎండి.యూసఫ్, సుడి ఇంద్రరెడ్డిలతో మాట్లాడి వారి పరిస్థితి తెలియజెప్పి సుమారు లక్ష రూపాయలతో షెడ్డును నిర్మాణం ఇవ్వడం నిజంగా నిజమైన శుభపరిమాణం అన్నారు. పట్టి షాపును ప్రారంభించుకోవడం జరిగింది. వారికి తోటి స్నేహితులకు అందరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రతి కంఠం రవీందర్, కంసాని మహేందర్‌రెడ్డి, నిమ్మ గడ్డ సతీష్, జిన్నా దినేష్‌రెడ్డి, నెమలి బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ సింగం శ్రీలత చందు, ఉపసర్పంచ్ బెతి దేవేందర్ రెడ్డి, బండపల్లి సాంబయ్య, పాశం మాధవరెడ్డి, యాదవ్ రెడ్డి పాలెం యాదగిరి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ




ఏటూర్‌నాగారం, మే 16, ప్రభాతవార్త: జాతీయ డెంగ్యూ నిర్మూలణ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలిని మంగళవారం నిర్వహించారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, వాడిన ప్లాస్టిక్ గ్లాస్‌లు, కొబ్బరి బోండాలు లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమకాటు నుంచి రక్షణకు దోమ తెరలను ఉపయోగించాలని ఇటువంటి పద్ధతులను పాటిస్తూ డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దామంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎండి.ఉమర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



### -టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్

గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన ఎండి ఉమర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఉమర్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ రూ.7వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఉమర్ మృతి బాధాకరమని అన్నారు. అలాగే ఉమర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. కుమార్ కుటుంబ సభ్యులను ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండి కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామనాయక్, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, ఫెండెం శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ లావుడియా లక్ష్మీ జోగ నాయక్, జంపాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



ములుగు, మే 16, ప్రభాతవార్త : మండలంలోని పత్తిపల్లి గ్రామ పరిధిలోని చింతల పల్లి గ్రామానికి చెందిన తంగళ్లపల్లి రాజిరెడ్డి మృతి చెందగా జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మంగళవారం పరామర్శించారు. వ్యవసాయ పనులు చేస్తుండగా ట్రాక్టరు అదుపు తప్పి కింద పడటంతో మృతి చెందాడు. గ్రామానికి చేరుకున్న గోవింద్ నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి నాయక్, పరిపాటి చంద్రా రెడ్డి, మంద ప్రభాకర్, పాల్గొన్నారు.

## నేటి నుంచి 23 వరకు శానిటేషన్ డ్రైవ్

ఏటూర్‌నాగారం, మే 16, ప్రభాతవార్త: జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆదేశాల మేరకు నేటి నుండి ఈనెల 23వ తేదీ వరకు శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎ ంపిడివో కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శానిటేషన్ డ్రైవ్‌లో ప్రతి రోజు రోడ్లను శుభ్ర పరచడం, రోడ్ల పై గుంతలను పూడ్చడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, కాలువలను శుభ్రపరచడం, కాలువలలో నీళ్లు నిల్వ కుండా చూడటం, పాఠశాలలో, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్ స్థలాలు మరియు బస్ స్టాప్‌లు అన్ని ప్రభుత్వ సంస్థలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం, ఖాళీ ప్లాట్స్‌ను శుభ్రపరచడం, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను మరియు భవనాలను తొలగించడం, మురుగునీటిని క్లియర్ చేసి ఆయిల్ బాల్స్‌ను వేయడం, యాంటి లార్వా రసాయనాలను చల్లడం, మరియు ఫాగింగ్ వంటి వెక్టర్ నియంత్రణ చర్యలు చేపట్టడం, గ్రామ పంచాయతీలలోని అన్ని కుటుంబాలవారు శుక్రవారం డ్రై డేగా పాటించే విధంగా అవగాహన కల్పించడం, ఐహెచ్‌హెచ్‌ఎల్ లను వినియోగం తీసుకురావడం, శుభ్ర పరచడం మరియు క్లోరినేషన్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# అధికారులు గ్రామాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలి

## పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రామాల అభివృద్ధికి అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని, అలాగే ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలోనుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి మండలపరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామ కార్యదర్శులతో గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించార. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు ఈనెల 17నుంచి 23వరకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామ కార్యదర్శులతో వీసీ ద్వారా మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వం నిర్వహించే ప్రతీ అభివృద్ధి పనిని చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతిరోజు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పచ్చదనం పరిశుభ్రత ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని గ్రామాల ముఖ ద్వారాల వద్ద స్వచ్చత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలోని వైకుంఠ ధామాలలో మౌళిక వసతుల కల్పన నీరు, విద్యుత్ ఉండేవిధంగా చర్యలు తీసుకుని వినియోగంలోకి తేవాలన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు, వీధిలైట్లు, గ్రామపంచాయతీలకు కరెంటు సదుపాయం, సోలార్ సదుపాయం ప్రభుత్వం కల్పించే ప్రతీ సౌకర్యాలను ప్రజలకు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వివరాలు సమర్పించాలని అన్నారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని అందుకు సామాజిక మాధ్యమాలు, గోడపత్రిక, మైక్‌సెట్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, ఎస్‌బీఎం కరుణాకర్, మండలాల నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛ నీరు అందించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

బల్దియా,పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష

**18వ డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మంచినీటి సరఫరా తీరును స్థానికులను అడిగి తెలుసుకున్న మేయర్**

క్రిస్టియన్ కానీలో కొత్త పైప్‌లైన్‌కు తక్షణమే ఇంటర్ కనెక్షన్ ఇవ్వాలని

పబ్లిక్ హెల్త్,బల్దియా అధికారులకు ఆదేశాలు

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

నీటి సరఫరా సమస్యలను అదిగమించి గ్రేటర్ వరంగల్ వమానగరంలోని అన్ని డివిజన్లోని గృహాలకు మంచినీటి అందించుటకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 18వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు, పబ్లిక్ హెల్త్, బల్దియా అధికారలుతో కలిసి క్షేత్ర స్థాయిలో డివిజన్లోని ఇంటింటికి తిరుగుతూ మంచినీటి సరఫరా తీరును స్వయంగా మేయర్ స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.క్రిస్టియన్ కాలనీలో సక్రమంగా నిరందక పోవడానికి కారణాలు తెలిసుకొని పాత పైప్‌లైన్ ద్వారా నిరందిస్తున్నామని,కొత్త పైప్‌లైన్‌కు వెంటనే ఇంటర్ కనెక్షన్ ఈ ప్రాంతంలోని అన్ని ఇండ్లకు నిరందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అప్పటివరకు స్థానిక కార్పొరేటర్ సమస్వయంతో నిరందని ప్రాంతాలకు ట్రాక్టర్ ద్వారా సరఫరా చేయాలని అధికారలును ఆదేశించారు.క్రిస్టియన్ కాలనీ ఎస్ఆర్‌టి వాటర్ ట్యాంక్ స్లుయిస్ వాల్స్ పాతది తొలగించి కొత్తది బిగించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఏనుమాముల 100 ఫీట్ల రోడ్ జంక్షన్ వద్ద సీసీ రోడ్డు వేయడం వల్ల మిషన్ భగీరథ పైపులైన్ పగిలి ఏర్పడిన లీకేజీలను మేయర్ పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందరపు రాజేందర్, బల్దియా ఈఈ శ్రీనివాస్, డీఈ రవి, కిరణ్, రవీందర్, ఏఈ, సౌజన్య, మిషన్ భగీరథ ఇంజనీర్ శివరాజ్, స్థానిక నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పసి పిల్లలకు మెరుగైన సేవలు అందించాలి

## నవజాత శిశువు సంరక్షణలో మౌళిక సదూపాయాలు కల్పించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**భూపాలపల్లి, మే16, ప్రభాతవార్త** నవజాత శిశువు సంరక్షణ కేంద్రంలో మౌళిక సదూపాయాలు కల్పించాలని, పసిపిల్లలకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలోని రెండవ ఆంతస్తులో త్వరలో ప్రారంభం కానున్న నవజాత శిశువు సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సంబందిత వైద్య అధికారులతో కలసి సందర్శించారు. సంరక్షణ కేంద్రంలో కావలసిన మౌళిక సదూపాయాలు వైద్యానికి సంబందించిన పరికరాలు ఏ మేరకు అవసరం ఉన్నాయో వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, త్రాగునీరు, వెంటిలేషన్ పిల్లల వైద్యానికి సంబందించి పనిచేసే నర్సులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వర్షాకాలానికి ఉరుములు, పిడుగులతో వర్షాలు కురిస్తే విద్యుత్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాక బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా మద్యాహ్న ఉచిత భోజన నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి, డివైడెమె శ్రీదేవి తదితరులు పాల్గోన్నారు.





# నలంద కాలేజి విద్యార్థుల ప్రతిభ





**నెహ్రూసెంటర్ (మహబూబాబాద్), మే 16, ప్రభాతవార్త** కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సర ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి విజయ దుందుభి మ్రోగించారు. మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో తమ కళాశాల విద్యార్థులు అధిక జిపిఎ, అధిక ఉత్తీర్ణతశాతం సాధించారని కళాశాల చైర్మన్ నూకల రంగారెడ్డి, కరసా ప్రండెంట్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ డోలి సాధన తెలిపారు. బిఎస్‌సి ఎంపిసిలో కోడి మానస, బిఎస్‌సి ఎంపిసిఎస్‌లో చల్లమల్ల జెశ్య, బికాం సిఎలో మారెడ్డి శ్రీకాంత్, బి.కాం సిఎలో ఎస్ లోచన్, బిఎస్‌సి బిజడ్‌జిలో ఎస్‌కె సానియా, శ్రీరాంశెట్టి ఆకాష్, బిఎ హెచ్‌ఇపిలో ఎండి సుమయ ్యలు అత్యధిక జిపిఎ సాధించినట్లు తెలిపారు. మరో 20 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులుకాగా అత్యధికశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీపాల్‌రెడ్డి, కెబి శంకర్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాత్ర కీలకం

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, మే16, ప్రభాతవార్త**



నేరాల నియంత్రణలో ప్రజలకు మొదటగా అందుబాటులో బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం టౌన్‌పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిధిలోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. డయల్ 100కి కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాధితులకు వేగవంతమైన స్పందన తప్పనిసరిగా ఇవ్వాలని, తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే బ్లూకోల్ట్స్ సిబ్బంది లేదా పెట్రోల్ వెహికిల్స్ సిబ్బంది తమ విదులలో భాగంగా పాయింట్ బుక్స్, ఎం.ఓ క్రిమినల్స్ ను చెక్‌చేయడం గురించి తగు సూచనలు ఇచ్చారు. విదులు నిర్వహించే సమయంలో సెప్టి మెజర్స్ పాటించాలని సిబ్బందికి సూచించారు. గస్తి తిరుగుతున్న ఏరియా నుండి రిపోర్ట్ చేయబడిన అన్ని డయల్ 100పిర్యాదులను నిర్ణిత సమయంలో అటెండ్ చేయడంతోపాటు బాధితులకు సత్వర సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ బాలాజి వరప్రసాద్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఫనిదర్, టౌన్ సిఐ సతీష్, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి ఆటపాటలు అవసరం

## జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 16:**

మండల కేంద్రంలోని స్థానిక కాన్వెంట్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 15 నుండి 37 సంవత్సరాల లోపు ఉన్న వారికి రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆలోచన ప్రకారం మండల కేంద్రంలో సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమాలు జడ్పిచైర్మన్ మారపెల్లి సుధీర్ కుమార్ ఎంపిపి శ్రీమతి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగడ మహేష్, క్రాడాకారులను ప్రోత్సహించి పరిచయం చేసుకున్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకరులు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎదిగే అవకాశం ఉంటుందని లక్ష్యాలను ఎన్నుకుని ఆటల్లో గెలుపొందాలని క్రీడాకారులకు సూచించారు.

# సమస్యల అవగతం కోసమే బస్తీ నిద్ర

## సమస్యల వలయంలో బస్తీలోని ధళిత కాలనీలు

## ప్రజాసమస్యల పరిష్కారానికే బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారం

## వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త మే 16:** నగరంలో దళిత ప్రజల సమస్యలపై అవగతం పెంచుకోడానికే బస్తీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు తెలిపారు. బస్తీ నిద్రలో భాగంగా సోమవారం 13వ డివిజన్ మహారాజుల కాలనీలో డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం ఇంట్లో నిద్ర చేశారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలకై కృషి చేస్తానని అన్నారు. నగర ప్రజలకు మరింత దగ్గరయ్యేల బస్తీ నిద్ర కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందని ప్రజలతో మమేకమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. బస్తీ వాసులతో బోజనం మాటా ముచ్చట చర్చాగోష్టితో స్థానిక ప్రజల జీవన విధానంతో పాటు వారు చేసే పేయింటింగ్ తోళ్ల పరిశ్రమలో పని, మిర్చి తోడిమలుతీసి జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆ పనులు కూడా సీజన్ల వారీగా అంత మాత్రంగానే ఉంటాయని ఈ పనులతో కుటుంబాలు కష్టంగా గడుస్తున్నాయని తెలిపారు. ఈ కాలనీలో ఎస్సీలకు ధళిత బంధు, ఎస్సీ లోన్లు, డబుల్ బెడ్‌రూమ్స్ మొదలైన సంక్షేమ పధకాలు అందడం లేదని అన్నారు. ధళితులకు ముఖ్య భూమిక అని చెప్పి కెసిఆర్ అధికారంలోకి వచ్చి ధళితులను ఏవిధంగా మోసం చేస్తున్నాడో ఈ కాలనీలు చూస్తే అర్థం అవుతుందని అన్నారు. మూడెకరాల భూమి మోసం చేసాడని ధళిత బందు బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకుని అసలు నిరాశ్రేయులైన ధళితులకు అందకుండా పోయిందని అన్నారు. ఎస్సీల కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని బస్తీ నిద్రలో దృష్టికి వచ్చిన అంశాలపై పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమత్ శర్మ, సదానందం, కమలాకర్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్, సరోజ, రాధిక, లలిత, అన్నపూర్ణ, కోమల, సనీత, సులోచన తదితరులు పాల్గొన్నారు.








# సిఎం కప్ నిర్వహణను విజయవంతం చేయాలి



**ఖిలావరంగల్, మే16, ప్రభాతవార్త**

సమన్వయంతో సిఎం కప్ నిర్వహణను విజయవంతం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి పెర్కొన్నారు. మంగళవారం ఖిలావరంగల్ మండల నిర్వహణ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిఎం కప్ నిర్వహనలో భాగంగా అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డి, ఖోఖో వంటి ఐదు క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలానికి సంబందించి శంభునిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వరంగల్ మండలానికి సంబందించిన సిటి ఇండోర్ స్టేడియంలో ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనేవారికి సౌకర్యాలు కల్పిస్తామని, ఈ నెల 15నుండి 17వరకు మండలస్థాయిలో, 22నుండి 24వరకు జిల్లాస్థాయిలో, 28నుండి 31వరకు రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆటల విజయవంతం కోసం అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఇందిరా, డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మేయర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా సంబరాలు పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2023 క్రీడా పోటీలను మంగళ వారం హన్మకొండలోని జే.ఎన్. స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి లు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి,ఫుట్‌బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూన్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వీటిని విధిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్రీడల నిర్వహణలో భాగంగా ఆయా క్రీడాంశాల్లో పాల్గొంటున్న క్రీడాకారులను శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మేయర్ చేతుల మీదుగా స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, వై.ఎస్.ఓ.అశోక్, డిప్యూటీ కమిషనల్ జోనా, ఎసీపీ కిరణ్ కుమార్, ఆర్.ఓలు యుసుఫోద్దిన్, శ్రీనివాస్‌తో పాటు పి.డిలు , పి.ఈ.టీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

# మిమైనర్లు డ్రైవింగ్ చేయకూడదు

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 16:** మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వాహన యజమానులకు లేదా తల్లిదండ్రలను భాద్యులను చేయాల్సి వస్తుందని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. మంగళవారం మామునూర్ పిటిసిలోని 8(టి) బెటాలియన్‌కు చెందిన 411మంది ఎన్‌సిసి విధ్యార్థులకు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, సరైన దృవ పత్రాలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. కాంటాక్ట్ నాన్ కాంటాక్ట్ కేసుల విషయంలో, కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు, మధ్యం సేంవించి వాహనాలు నడిపితే జరిగే అనర్ధాల గురించి వివరించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహంచ కూడదని ఏదైనా ప్రమాదాలు జరిగితే చాలా కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఒక వేళ పిల్లలు వాహనాలు నడిపి పట్టుబడితే వాహన యజమానులకు లేదా తల్లిదండ్రలను భాద్యులను చేసి కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్నాన్ రాజేశ్ కౌషిక్, మేజర్ రేవతి ప్రభాకర్, సీనియర్ సుభేదార్ చేతన్ మాన్ దాస, సుభేదార్ బాల ఓబయ్యా తదితరులు పాల్గొన్నారు.



# మినీమహానాడుకు టిడిపి శ్రేణుల ఆశేష స్పందన

## భారీగ తరలి వచ్చిన టిడిపి శ్రేణులు.. జిల్లా తెలుగుదేశ పార్టీలో కొత్త జోష్



**వరంగల్ ప్రభాతవార్త మే 16:** గ్రేటర్ వరంగల్‌లో నిర్వహించిన మినీ మహానాడుకు టిడిపి శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్ళ ఆశేష స్పందన రావడంతో జిల్లా తెలుగుదేశంలో నూతన ఉత్సాహం వచ్చిందని టిడిపి సీనియర్ నాయకులు అనుభవజ్ఞులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ జిల్లాలో జిల్లా టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన మినీమహానాడుకు జిల్లా రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు పద్మశ్రీ డా.నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ పరిదిలో మినీ మహానాడు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకర్త శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజయవంతంగా కొనసాగిస్తున్నాడని మినీ మహానాడుకు ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావడం సుభసూచకం అన్నారు. టిడిపి ప్రజల గుండెల్లో నిలిచి పోయిందని ఆ అభిమానం వెలకట్టలేనిదని తెలుగు ప్రజలకు టిడిపి సదా ఋణపడి ఉంటుందని అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీలేని ఋణాలు ఇచ్చి మహిళా సాదికారితకు మార్గం చూపిన మహానీయుడని అన్నారు. మహిళలు కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడుతున్నారని దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొయ్యిలను అందించాడని తెలిపారు. యువతకు సిఎంఈవై పథకం కింద ఆర్ధిక సహాయం చేసి వారి జీవనోదిపాధి కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రజల గుండెల్లో తెలుగుదేశం జెండా పదిలంగా ఉందని చెప్పేసి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంతో పుట్టిందని తెలుగు ప్రజలు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తెలుగుదేశం పార్టీ నిలిచి పోతుందని పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిందని రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత టిడిపికి దక్కిందని అన్నారు. తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేదని ఆ వ్యవస్తను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకు వచ్చి ప్రజల వద్దకు పాలన తెచ్చిన మహనీయులని అన్నారు. ఈ మహానాడుకు టిడిపి శ్రేణులు ప్రజలు నాయకులు కార్యర్తలు వేలాదిగా తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాక్షులు బండి పుల్లయ్య, కార్యదర్శి బాబా ఖాదర్ అలీ, పర్కాల ఇంచార్జి గన్నోజు శ్రీనివాసా చారి, హన్మకొండ ఇంచార్జి ఎండి రహీం, వర్ధన్నపేట ఇంచార్జి చాడ మరియ సురేఖ, రాష్ట్ర నాయకులు రాజు నాయక్, చిలువేరు రవిందర్, శ్రీధర్, నాగవెల్లి సురేష్, చెన్నోజు రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి



**రఘునాథపల్లి, మే16 ప్రభాతవార్త :**
రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ రఘుపతి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎండాకాలం దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే 100కు డయల్‌చేసి సమాచారం అందించాలని అన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, నవీన్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటు

**పాలకుర్తి, మే16 ప్రభాతవార్త :**
మండలంలోని బమ్మెర గ్రామానికిచెందిన సీపీఎం సీనియర్ నాయకులు గొట్టిపర్తి ఎల్లయ్య(92) అనారోగ్యంతో మరణించడంతో ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఎం నాయకులు సోమసత్యం, చిట్యాల సోమన్న మాట్లాడుతూ ఎల్లయ్యసీపీఎం ఆశయాలకు కట్టుబడి పనిచేశారని, ఆయన మరనం పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు సోమ అశోక్‌బాబు, కొంరయ్య, మంద వెంకన్న, సోమనర్సయ్య, సాయిలు, మల్లేశ్, ఉపేంద్రచారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**రఘునాథపల్లి, మే16 ప్రభాతవార్త :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎస్ఐల అంతర్గత బదిలీల్లో భాగంగా రఘునాథపల్లి నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రఘుపతిని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కొర్ర రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్‌గౌడ్, మడికంటి మధు, పాక్స్ డైరెక్టర్ జిట్టె వీరస్వామి యాదవ్, నిడిగొండ మాజీ సొసైటీ చైర్మన్ పెంతాల ఎల్లారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడాపోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**
జిల్లాస్థాయి సీఎం చాంపియన్‌షిప్ ట్రోఫీ క్రీడా పోటీలకు ఏర్పాట్లు సిద్దం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో డీసీపీ సీతారాం, ఛాంపియన్‌షిప్ ట్రోఫీ కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు సీఎం ఛాంపియన్‌షిప్ ట్రోఫీ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రస్తుతం మండలాల్లో రేపటి వరకు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపికచేయడం జరుగుతుందని ఈ జిల్లాస్థాయి క్రీడాపోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో ఈనెల 28నుంచి 31వ తేదీ వరకు జరిగే క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22నుంచి 24వరకు మూడురోజులు జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో సీఎం ఛాంపియన్షిప్ జిల్లాస్థాయి ట్రోఫీ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి గోపాల్‌రావు, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీవో ఏకె మన్సూరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

### -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్



**జనగామ టౌన్, మే16 ప్రభాతవార్త :**
విద్యార్థులు పట్టుదలతో ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ సూచించారు. మంగళవారం జనగామ పట్టణంలోని ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో ఎస్సీ విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన గ్రూప్ పోటీ పరీక్షల శిక్షణ తరగతులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులకోసం ప్రభుత్వం కల్పించిన మూడునెలల ఉచిత శిక్షణ కార్యక్రమంలో గ్రూప్ 2, 3, 4పోటీ పరీక్షలకు ప్రీపేర్ అయ్యే వందమంది విద్యార్థులకోసం 1500విలువగల స్టడీ మెటీరియల్ అందించి మధ్యాహ్న భోజనం కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని ఏకాగ్రత పట్టుదల నిబద్ధతతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.కోర్నెలియస్, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ విజేతలకు సన్మానం



**పాలకుర్తి, మే16 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని వెలుగు గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన సీఎం కప్ విజేతలకు మంగళవారం ఘనంగా సన్మానించారు. కబడ్డీలో పురుషుల విభాగంలో వల్మిడి స్త్రీల విభాగంలో టీఎస్ఆర్‌డబ్ల్యుఎస్(జీ) పాలకుర్తి వాలీబాల్ పురుషుల విభాగంలో గూడూరు స్త్రీల విభాగంలో ముత్తారం ఖోఖో పురుషుల విభాగంలో వావిలాల స్త్రీల విభాగలో వావిలాల రన్నింగ్ వంద మీటర్లు రాకేష్ వావిలాల స్పందన అయ్యంగారి పల్లి రన్నింగ్ 400మీటర్లు వినయ్ వల్మిడి కీర్తన గూడూరు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి.మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, నోడల్ అధికారియాకయ్య, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

**రఘునాథపల్లి, మే16 ప్రభాతవార్త :**
మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల విద్యుత్‌షాక్‌తో దుస్స యాదగిరి మరణించగా వారి కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మృతుడి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు అదే గ్రామానికి చెందిన దొనికెల సైదులు ఇటీవల రోడ్డుప్రమాదంలో కాలుకు తీవ్రగాయాలు కాగా వారి కుటుంబాన్ని కడియం పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారివెంట మాజీ జడ్పీటీసీ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ దుస్స వెంకటయ్య, ముప్పిడి యాదగిరి, చెంచు రమేష్, ముసిపట్ల రాజు పాల్గొన్నారు.



# లెప్రసీని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

**పాలకుర్తి, మే16 ప్రభాతవార్త :** లెప్రసీని ప్రాథమిక దశలో మొద్దుబారిన స్పర్శలేని మచ్చల దశలో గుర్తించి చికిత్స తీసుకోవాలని నేషనల్ లెప్రసీ ఎరాడిసన్ సభ్యుల బృందం సభ్యులు తెలిపారు. మంగళవారం మండలంలోని వల్మిడి గ్రామంలో లెప్రసీ వాధ్యిపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ లెప్రసీ ఎరాడిగేషన్ ప్రోగ్రాం బృందం సభ్యులు డాక్టరన ఎస్.సంతోష్‌లత లోకేందర్, నరసింహారెడ్డి, లూర్తమ్మ, అరుణ గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని అన్నారు. ఎండిటీ చికిత్సలో నమోదు చేసుకుని లెప్రసీ పూర్తిగా నయమవుతుందన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎండిటీ ఉంటుందని ఉచితంగా మందులు కూడా అందచేయబడుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్‌కుమార్, దేవిక సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవతకు తిరుగు వారం పండుగ జరిపిన ఉత్సవ కమిటీ సభ్యులు



**రఘునాథపల్లి, మే16 ప్రభాతవార్త :** రేణుక ఎల్లమ్మ దేవతకు తిరుగువారం పండుగ సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో వద్దగల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజారి పుల్లయ్య చేతుల మీదుగా దేవతా విగ్రహానికి పాలాభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించి నూతన వస్త్రాలను అలంకరించి పూలమాల వేసి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, కమిటీనిర్వాహకులు పోరెడ్డి రాఘవరెడ్డి, మర్కాల వెంకట్‌రెడ్డి, శత్రాశి రాములు, చింతకింది శ్రీహరి, రంగురాజు, కల్పగూరి ప్రభాకర్, కల్పగూరి హరినాథ్, ఏదునూరి ఈశ్వర్, దండ్ల ఐలయ్య, పూజారి మారపాక కుమారస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**జఫర్‌గడ్, మే16 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సీఎం కప్-2023మండల స్థాయి క్రీడోత్సవాల్లో భాగంగా క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు అందరికి జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోజన వసతిని కల్పించడం జరిగింది. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలస్థాయి నుంచి గెలుపొందిన క్రీడాకారులు జిల్లాస్థాయికి ఎంపికైన వారు జాతీయస్థాయికి ఎంపిక కావాలని కోరారు. గ్రామానికి మండలానికి జిల్లాకు పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఒంద రవి, మనోహర్, యాదగిరి, కుమార్, పంచాయతీ కార్యదర్శులు ప్రశాంతన, స్థానిక యూత్‌నాయకులు నూకల రాజు, విజయ్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం

**చిల్పూర్, మే16 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలకేంద్రంలో మంగళవారం సీఎం కప్ క్రీడోత్సవాలలో భాగంగా ఎంపీపీ బొమ్మిశెట్టిసరిత బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రీడోత్సవాల ప్రోగ్రాంలో ఏసీపీ రఘుచందర్, సీఐ సంతోష్, ఎస్ఐ వినయ్‌కుమార్ పాల్గొని క్రీడోత్సవాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడ అనేది ఒక టాలెంట్ అని క్రీడల్లో అందరూ పాల్గొనాలని అన్నారు. క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఎంపీడీవో, మండల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



**ఖానాపురం, మే 16, ప్రభాతవార్త** మండలంలోని బోటిమీదితండాలో ఎక్సైజ్, పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై మంగళవారం దారుడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇదే గ్రామానికి చెందిన భూక్య జ్యోతి ఇంటి ఆవరణంలో ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 530 లీటర్ల పానకంను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తిరుపతి, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి తెలిపారు. గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్టు కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ మహేందర్, సుమన్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త** మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు మంగళవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన ఒంటరి నర్సయ్య అనే వృద్దుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జిల్లా డైరెక్టర్ ఇచ్చిన 50 కేజీల బియ్యాన్ని బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మృతుడికి కుటుంబానికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దోని రామచంద్రు, వార్డు సభ్యులు ఒంటరి మంజుల, కొత్త వినోద, నాయకులు, ఒంటరి మల్లయ్య, బాదావత్ వీరు, ముత్యం రాములు, కొత్త ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## రేపు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం

**జనగామ టౌన్, మే16 ప్రభాతవార్త :** ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలలో టెన్ జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఆర్‌టీయు టీఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయంతో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు, మండల టాపర్స్‌కు వందశాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2023 సంవత్సరానికి పీఆర్‌టీయుటీఎస్ ప్రతిభా అవార్డులను ఈనెల 18న (గురువారం) ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎస్ఎంఆర్ గార్డెన్ వేదిక కానుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, గౌరవ అతిథులుగా జనగామ కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జనగామ డీఈవో కె.రాము పాల్గొంటారని మహిపాల్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కుష్ఠు రహిత సమాజం ఏర్పాటు చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే16 ప్రభాతవార్త :** నేషనల్ ఏరాడికేషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బృందం సభ్యులు డా.సంతోషిలత, ఏపీఎంవోలు అశోక్, నర్సింహారెడినద, కె.తార్జమ్మ, టి.అరుణ జిల్లా బృందం ప్రోగ్రాం ఆఫీసర్ డా.అశోక్‌కుమార్ డీపీఎంవోలు సకలరెడ్డి, మురారి, దేవిక మంగళవారం తాటికొండ గ్రామ పీహెచ్‌సీలు మండలంలోని పీహెచ్‌సీని సందర్శించారు. ఈసందర్భంగా కుష్ఠు వ్యాధిగ్రస్తులకు అందుతున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను రిపోర్టులను పరిశీలించారు. ఈసందర్భంగా డా.సంతోషిలత మాట్లాడుతూ ప్రాథమిక దశలో స్పర్శలేని మచ్చలను గుర్తించి తగిన చికిత్స చేయడం వలన అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఎంపీటీ చికిత్స అన్ని ఆరోగ్యకేంద్రాలలో అందుబాటులో ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కిషన్‌రావు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తులకు ఆహ్వానం

**రఘునాథపల్లి, మే16 ప్రభాతవార్త :** మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్, కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశాల కొరకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 25వ తేదీ వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేవ్వర్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9908438726 / 9247992045 నంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకే సిఎం కప్ క్రీడలు

ఐనవోలు ప్రభాతవార్త మే 16: గ్రామీణ మండల యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకే సిఎం కప్ క్రీడలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని జడ్పివైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపిపి మార్నేని మధుమతి రవిందర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడివో వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి క్రీడలపై యువత ఆసక్తి చూపాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎలక్ట్రానిక్ పరికరాలతో క్రీడలపై ఆసక్తి చూపితే యువత మానసికంగా శారీరకంగా



ఎదుగుదల ఉంటుందని అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. వాలీబాల్ పోటీలో వెంకటాపురం, పంథిని గ్రామాలు ఫైనల్ రాగా కబడ్డీ పోటీలో ఐనవోలు, గర్నెపెల్లి ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పికోఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపిపి తంపుల మోహన్, సర్పంచ్ జన్ను కుమార స్వామి, ఎంపిటిసి కొత్తూరు కల్పన, తాహశీల్దార్ రాజేశ్, ఎంపివో రఘుపతి రెడ్డి, ఎస్సై గుగులోతు వెంకన్న, ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్, ప్రజాప్రతినిధులు కార్యదర్శులు పిటిలు క్రీడాకారులు తదతరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

**-సేవకు నిరునామా ఆర్యవైశ్యులు**

**-సీఐ డి మల్లేష్ యాదవ్**

ప్రభాతవార్త -పోచమ్మమైదాన్:



మండే వేసవికాలంలో సామాజిక స్ఫూర్తితో బాటసారులు,యాచకుల దాహం తీర్చేందుకు గాను ఉమ్మడి జిల్లాల మిత్రబృందం ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆధ్వర్యంలో వరంగల్ మహానగరం 28వ డివిజన్లో మేదర వీధిలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంతేజార్ గంజ్ సీఐ.డి మల్లేష్ యాదవ్ విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇంత మండుటెండలో చల్లటి మజ్జిగను అందిస్తున్న ఆర్యవైశ్యులకు, మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రజా శ్రేయస్సు కొరకు, నిరుపేదలకు అనేక కార్యక్రమాలతో పాటు అన్నదానాలు, బట్టల పంపిణీ, ఉచిత కంప్యూటర్ శిక్షణ కూడా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 1000 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఓలం సదాశివుడు, నాగేంద్రబాబు, పాల మురళీ, ఎర్ర ప్రకాశం, శంకర్ గోపాల్, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి పనులపై పురోగతికి సహకరించండి



**66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్**

హసన్‌పర్తి ప్రభాతవార్త మే 16: గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ అభివృద్ధి పనులపై పురోగతికి సహకరించాలని డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో డివిజన్ సమస్యలను, పెండింగ్ పనులపై ప్రస్తావించారు. గడ బడ్జెట్‌లో హసన్‌పర్తి ఉమ్మడి శ్మశాన వాటిక నిర్మాణం కోసం నిధులు కేటాయించారని మార్చి 4న మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేశారని ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. ఇప్పటికైనా కమీషనర్ నగర మేయర్ చొరవ తీసుకుని శ్మశాన వాటిక పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే ఆర్టీసి కాలనీలోని రెండు పార్కులకు వాల పుట్టింగ్ చేయాలని, ఆక్రమణకు గురౌతున్న పార్కు స్థలాలను స్వాధీనం చేసుకుని హద్దులు నిర్మించాలని అన్నారు. మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హామీ ఇచ్చిన రజక కమ్యూనిటీ నిర్మాణం నిలిచి పోయిందని అన్నారు. గతంలో కంకర పోసి నిలిచిన సిసి రోడ్లను పున ప్రారంబించాలని డివిజన్‌లోని మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా పూర్తి స్థాయిలో జరగడం లేదని, కొన్ని చోట్ల బోర్లు ఉండి మోటర్లు లేవని, డివిజన్ స్థాయిలో ఆరు చోట్ల హైమాస్ లైట్లు లేక పలు కాలనీలు చీకట్లో ఉన్నాయని, స్వచ్ఛ ఆటోలకు అదనపు వర్కర్‌ను నియమించాలని, డ్రైనేజీ వ్యవస్థ మరీ అధ్వాన్నంగా ఉందని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

## బొడ్రాయి తిరుగు పండగ పూజయాగం

వేలేరు ప్రభాతవార్త మే 16:



మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ అమ్మవార్ల బొడ్రాయి తిరుగు పండగ ప్రతిష్టాపన చేసి 5 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు ఉదయంనుండే నీటిని బొడ్రాయిపై పోసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం తరుపున ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్, ఎంపిటిసీలు ఇట్టబోయిన సంధ్య, బత్తుల జ్యోతి, మాడిశెట్టి సంపత్, గ్రామ పెద్దలు గొరిశెట్టి వెంకటేశ్వర్లు, పిన్నింటి తిరుపతి రెడ్డి, అయిత రవిందర్, గుండు బిక్షపతి, సుంకరి పాపిరెడ్డి, మాడిశెట్టి సురేశ్, సుంకరి పెద్దిరెడ్డి, వరికోలు చంద్రమౌళి, బొల్లికొండ రాజు, కూరపాటి ప్రభాకర్, అమర్ సింగ్, గంజి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మాకు కేటాయించిన ఇళ్లను అప్పగించాలంటూ ఆందోళన

జూలూరుపాడు, మే 16 - ప్రభాతవార్త: మండలంలోని పాపకొల్లు గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం భీమ్లా తండాలో 50 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అప్పటి తహసీల్దార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కేటాయించారు. అయితే 15 మంది డ్రాలో ఎంపికైన వారిని కాకుండా ఇతరులు వచ్చి ఆ గృహాలను ఆక్రమించుకొని అందులో ఉంటున్నారని, ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సేమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన ఇళ్లనే మాకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతి, వీరమ్మ, సరోజిని, పావని, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

కొత్తగూడెం, మే 16 - ప్రభాతవార్త: సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య తెలిపారు. మంగళవారం హెడ్డాఫీస్‌లోని తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ మార్చ్, అమరవీరుల స్థూపానికి నివాళులు ఉంటాయని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## సమ్మె శిబిరంలో వడదెబ్బకు గురైన వీవోఏ

ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లిలో వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న విషయం విధితమే. మంగళవారం ఆ సమ్మె శిబిరంలో వీవోఏ ముదిగొండ మహాలక్ష్మి ఒక్కసారిగా వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పోయింది. దీంతో స్థానిక వీవోఏలు హుటాహుటీన కొత్తగూడెం ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. వడదెబ్బకు గురికావడంతో తీవ్ర కడుపునొప్పి ఎదుర్కొంటుందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఆమెను వీవోఏల అధ్యక్షురాలు కనకలక్ష్మి, లక్ష్మీకుమారిలు ఆసుపత్రిలో బాధిత వీవోఏకు ధైర్యం చెబుతున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుతున్నారు. మహాలక్ష్మిని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.



## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త : ములకలపల్లి మండల కేంద్రంలోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఈనెల 29న ఖమ్మంలో జరగబోయే జాబ్‌మేళాకు సంబంధించిన క్యాలెండర్‌ను, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరుద్యోగ యువతకు 10వేల ఉద్యోగాలను, యువత భవిష్యత్ కోసం కల్పిస్తున్నందున యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో జాబ్‌క్యాలెండర్ గురించి అందరికీ తెలియచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డి, ఉమేష్, సుధాకర్, మేకల రాజేష్, మిరియాల అవినాష్, గుంట్రు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే16, (ప్రభాతవార్త)

వేసవికాలంలోనూ తరగతులు నిర్వహిస్తున్న పట్టణంలోని ఏకశిలా విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్‌తో కలసి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ వేసవికాలంలో ప్రత్యేక తరగతుల పేరుతో 10వ తరగతి విద్యార్థులు క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. స్కూల్ ర్యాంక్‌ల కోసం ఉదయం 8.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు యదావిదిగా తరగతులు నిర్వహిస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు చోరవ తీసుకొని గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలను వేసవిలో నిర్వహించోద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికి వాటిని తుంగలో తొక్కి ప్రైవేట్ యాజమాన్యం యదావిదిగా నడిపిస్తున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని సమాధానం



ఇచ్చారని, ఇంత ధైర్యంగా చెబుతున్నారంటే వారి వెనుక ఎవరి అస్తం ఉందో అర్థంకావడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, కదారి ప్రవీణ్, వినోద్, మురళి, చంటి, సిద్దు, విష్ణు, నితిన్, ప్రేమ్, సాగర్, దీప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

## డాక్టర్ బెల్లయ్యనాయక్

మహబూబాబాద్, మే16, (ప్రభాతవార్త)

జిల్లా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో పర్యటించారు. 8వ వార్డు సాంక్రియాతండాలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్డుమీద మురికినీటి నిల్వలు ఉండడంతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దోమలు, పాములతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఓట్లు అడగడానికి తప్ప తొమ్మిదేళ్లలో చేసింది శూన్యం అన్నారు. పలుమార్లు ధరఖాస్తులు చేసుకున్నా తమ సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీవాసులు వాపోతున్నారన్నారు. ఇప్పటిదాకా తమ స్వార్థ ప్రయోజనాల కోసం 8వ వార్డు ఉప ఎన్నిక నిర్వహించలేదని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలు వస్తుంటే అట్టి నిధులు ఎటు



దారిమల్లుతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాలనీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ఎస్టిసెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు పోతురాజు, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బానోత్ వెంకన్న, నరేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామి పనులను పరిశీలిస్తున్న తనిఖీ బృందం

మహబూబాబాద్ రూరల్, మే16, (ప్రభాతవార్త)



గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో పనులు కల్పించాలని గత ప్రభుత్వం ఉపాధిహామి పథకాన్ని చేపట్టగా డిసెంబర్ 2019 నుండి మార్చి 2023వరకు ఉపాధిహామి పథకం ద్వారా చెపట్టిన పనులను మంగళవారం మల్యాల గ్రామశివారు సాదుతండా గ్రామపంచాయతీ పరిధిలో 14వ విడుత సామాజిక తనిఖీ చేపట్టారు. పనుల ప్రదేశాలకు వెళ్లి తనిఖీ బృందం పరిశీలించి రైతుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న, తనిఖీ బృందం సభ్యులు ఎస్ఆర్‌పి సురేందర్‌బాబు, బిఆర్‌పిలు సురేష్, మౌనిక, విఆర్‌కెలు వైష్ణవి, కవిత, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## క్రీడలు మనోధైర్యాన్ని పెంపొందిస్తాయి

మరిపెడ, మే16, (ప్రభాతవార్త)



క్రీడలు యువతీ యువకులకు మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని జిల్లా ఇంచార్జ్ డిపిఒ కేలోతు దన్‌సింగ్ అన్నారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో సిఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామాలలోని క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. వేసవి క్రీడలను యువతీ,యువకులు సద్వినియోగం చేసుకొని జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో స్నేహాబావం పెంపొందడమే కాకుండా దేహదారుడ్యాలకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, ఏపివో మంగమ్మ, ఏపిఎం రాములు, 44గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్థూపం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే16, (ప్రభాతవార్త)



జిల్లా కోర్టు వద్ద ఉన్న అమరవీరుల స్థూపం పనులను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్థూపం నిర్మాణానికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని, సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్రమోహన్, పిల్లి సుధాకర్, సత్యనారాయణరావు, ఆదిల్‌పాషా, హరి, లింగ్య, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యనిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, మే16 (ప్రభాతవార్త):



జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన ఉచిత వైద్యనిర్ధారణ పరీక్షల శిబిరాన్ని భవన, ఇతరనిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని ఆరోగ్యశిబిరం ఇన్‌చార్జి జి.శ్రీనివాసరావు కోరారు. రెండు రోజుల పాటు కొనసాగే సిఎస్‌సి ఉచిత వైద్యనిర్ధారణ పరీక్షల శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. రక్తపోటు, రక్తచెక్కర, ఆడిటరీ స్క్రీనింగ్ (వెవి), కంటిచూపు స్క్రీనింగ్, ఊపిరితిత్తుల సామర్థ్యం పనితీరు, మూత్ర టీ3,టీ4 థైరాయిడ్, సీఈవి, క్యాన్సర్, హెచ్ఐవి, హెపటైటిస్ బి, గుండెకు సంబంధించిన ఈసిజి, ఇత్యాది 50రకాల పరీక్షలను నిర్వహిస్తారని , కార్మికులు భవననిర్మాణ సంక్షేమబోర్డు కార్మకశాఖ జారిచేసిన కార్డు, ఆధార్‌కార్డు,లతో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో భవననిర్మాణ మేస్త్రీలు జడశ్రీను, షేక్‌మైలాన్, గోవిందు, కత్తియాదగిరి, లల్లూ, తాళ్ళూరి రవీందర్, ఎల్లయ్య, బేతిసత్యం, కోనేటి నరసింహారావు, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గోపి, మంగమ్మ, ప్రమీల, నరసింహారావు, శ్రావణి, సరోజ, సురేష్, తదితరులున్నారు.

## అఖిలభారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయండి

గార్ల, మే16 (ప్రభాతవార్త):

ఈనెల21న విశాఖపట్టణంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం బిర్సాముండా గార్డెన్‌లో నిర్వహించతలపెట్టిన అఖిలభారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని అఖిలబారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు కోరారు. మంగళవారం మండల పరిధి గార్ల, శేరిపురం, బాలాజీతండా, నగరం గ్రామాలలో నాయకులతో కలిసి గోడపోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశజనాభాలో 9శాతంగా ఉన్న ఆదివాసీలు అడవి కొండ, కోనలో తరతరాలుగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని, కార్పోరేట్ శక్తులు వీరిభూములను, వనరులను లాక్కొనే పరిస్థితి దాపురించిందన్నారు. అటవీహక్కుల చట్టాలు, పర్యావరణచట్టాలు దేశంలో ప్రభుత్వాలు పట్టింగా అమలు చేయక నీరుకార్చుతున్నారన్నారని ఆరోపించారు. ఆదివాసీ ఉద్యమాలను ఒకరూపంలోకి తీసుకరావడానికి ఆసదస్సు మైలురాయిగా ఉపయోగపడుతాయని, ఆదివాసీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు సిద్దబోయిన మంగయ్య, కల్తిరామకృష్ణ, పూనెం లక్ష్మీనారాయణ, గుగులోత్ రాంబాబు, అమర్‌సింగ్, ఆనంద్, మోహన్, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పైప్‌లైన్ పనులు ప్రారంభం



కురవి, మే16, (ప్రభాతవార్త)

మండలంలోని ఎలుకచెట్టుతండాలో పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కురవి సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోతు రవినాయక్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎంపిపి నిధుల నుండి పైప్‌లైన్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి తండాకు తాగునీరు, రోడ్డుసౌకర్యం కల్పించిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, వార్డుమెంబర్లు గుగులోతు వీరన్న, కొల మల్లేష్, నాయకులు హేమంత్, మల్సూర్, శ్రీను, అనిల్, నరేష్, కిషన్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలిసెట్ పరీక్ష

మహబూబాబాద్, మే16, (ప్రభాతవార్త)

జిల్లాకేంద్రంలో నేడు నిర్వహించనున్న పాలిసెట్ ప్రవేశపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ డి.శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతోపాటు వ్యవసాయ, వెటర్నరి కోర్సులకు నిర్వహిస్తున్న పాలీసెట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 2064మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానుండగా 8పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరుగనుందని విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్షలు రాయాలని సూచించారు.

## జూన్ 5నుండి రేషన్ డీలర్ల సమ్మె

మహబూబాబాద్, మే16, (ప్రభాతవార్త)



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూన్ 5నుండి సమ్మెబాట పట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కుంభం యాదగిరిగౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. డీలర్‌లకు కనీస వేతనాన్ని నిర్ణయించాలన్నారు. సరుకుల దిగుమతి హామాలి చార్జి ప్రభుత్వమే భరించాలన్నారు. 10లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. కారుణ నియామకాలలో వయోపరిమితిని ఎలాంటి షరతులు లేకుండా కుటుంబంలో ఒకరిని డీలర్‌గా నియమించాలన్నారు. డీలర్‌లు మరణిస్తే దాన సంస్కారాలకు రూ.25వేలు సాయంగా అందించాలన్నారు. డీలర్‌లు ముందుగా తంబు వేస్తే రెండు రోజుల తర్వాత బియ్యం పంపుతామంటున్నారని దానిని నియంత్రించాలన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలను జూన్4లోగా పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లాలోని 553రేషన్ డీలర్‌లు రేషన్ దుకాణాలను బంద్‌చేసిఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు వెంకటనారాయణ, కోశాధికారి ముంజాల యాకయ్యగౌడ్, మండల అధ్యక్షుడు రాంచందర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు గొర్రె వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, మే16 (ప్రభాతవార్త):

ఐకెపి విఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భూక్య నాగేశ్వరరావు, గుండా వెంకటరెడ్డి, తోడేటి శ్రీను,లు డిమాండ్ చేశారు. నెహ్రూసెంటర్‌లో విఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మండలవారం 30వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఏఒక్కటి అమలు చేయడం లేదని విమర్శించారు. ఐకెపి ఉద్యోగుల వేతనాలను 26వేలకు పెంచాలని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అఖిల భాతర ఆదివాసి సభను జయప్రధం చేయాలి



నెల్లికుదురు,మే 16, ప్రభాతవార్త

మే 21 ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం డాబా గార్డేన్‌లో నిర్వహించే అఖిల భాతర ఆదివాసి సభను జయప్రధం చేయాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు సంబందిత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రకృతి ఒడి కొండా, కోనల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసులు తమ భూములపైన, ఆడవిపైన, ప్రకృతిసంపదపైన ప్రారంభం నుండి విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నారన్నారు. కానీ నేటి పాలక ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు దాసోహమై ఆదివాసులకు దక్కాల్సి న అన్ని హక్కులను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని ఆరోపించారు. ఆది వాసులకు జరుగుతున్న అన్యాయాన్ని నీరసిస్తూ చేపట్టిన అఖిల భాతర ఆదివాసి సభకు అనేక మంది మేధావులను ఆహ్వానించామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు జాటోతు బిక్షపతి, అశోదయ్య, కృష్ణ, కళ్యాణి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ పండుగకు హాజరైన ఎమ్మెల్యే

ఇనుగుర్తి, మే 16, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం శివారు పెద్దతండలో నిర్వహించిన దుర్గమ్మ పండుగకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ హాజరై, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నముప్పారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వీరేశం (రాము) అత్మమ్మతోపాటు గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో మృతి చెందటంతో కుటుంబాలను పరామర్శించి ఒకొక్క కుటుంబానికి రూ.5వేల చొప్పు న ఆర్ధిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట చిన్నముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్, గుండా వెంకన్న, బిక్షపతి, రాజు, ఉప్పలయ్య, ఎల్లయ్య, మహేష్, చందు, గంగాధర్, యుగేందర్, రమేష్, శేఖర్, అనీల్‌తోపాటు పలువురు బారస నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీసిలో ఎన్నికలు నిర్వహించాలి

తొర్రూరు రూరల్, మే 16, ప్రభాతవార్త

ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి జిలుకర యాదగిరి అన్నారు. మంగళవారం యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా ఆర్టీసీ డిపో ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తింపుసంఘం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ఆదేశాలను సంస్థ పాటించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతోపాటు పేస్కేల్ అమలు చేయాలన్నారు. బాండ్ల డబ్బులు చెల్లించాలని, వేదింపులు ఆపాలని, పనిభారం తగ్గించాలన్నారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 30న ఇందిరాపార్కు వద్ద చేపట్టే సామూహిక నిరాహర దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి శ్రీనివాస్, కార్యదర్శి గట్టు ప్రభాకర్, ప్రతినిధులు ధనుంజయ్, టివై రెడ్డి, రాజు, సతీష్, శ్రీను, శ్రీహరి, సారయ్య, రమేష్, దయాకర్, సోమ్లు, రవి తదితరులు పాల్గొన్నారు.



# అనాధకు సాయం చేసిన గ్రామస్థులు

దంతాలపల్లి, మే 16, ప్రభాతవార్త

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన బింగి సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామస్థులు అతనికి ఆర్థికసాయం చేశారు. సత్తయ్యకు ఎవరు లేకపోవడంతో ఒక్కడే కష్టించి పనిచేసుకునేవాడు. ఇటీవల కాలుకు గాయం కావడంతో ఇబ్బంది పడుతున్న సత్తయ్యను చూసి గ్రామ యువత గ్రామస్థులందరికి సమాచారం ఇవ్వడంతో అందరు కలసి అతనికి ఆర్థికసాయం అందజేశారు. దీంతో 108లో అతన్ని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దిక్కుతోచని స్థితిలో ఆపన్నహస్తంకోసం ఎదు రుచూస్తున్న సత్త య్యను చేరదీసి వైద్యం అందిం చడంలో సహ కరించిన కుమ్మరికుంట్ల గ్రామ యువతను పలువురు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కారు పోతుల రాములు, రాచకొండ రాంమూర్తి, చిల్ల నిరంజన్, పాక ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం క్రీడా పోటీలకు స్పందన కరువు

చందుర్తి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలకు చందుర్తి మండలంలో ఆశించిన స్పందన రాలేదు. దీంతో అధికారులు మంగళవారం తూతూ మంత్రంగా క్రీడా పోటీలను నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను నిర్వహించగా జడ్పిటిసి నాగం కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు పెద్దగా జట్లు రాకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఆటలు పాడారు. కేవలం 4 జట్లు మాత్రమే పోటీలో పాల్గొన్నాయి. దీంతో క్రీడలను నామమాత్రంగా ముగించారు. సీఎం క్రీడా పోటీలకు కేవలం 15 వేల రూపాయలను మాత్రమే కేటాయించడంతో ఈ బడ్జెట్ ఎటు సరిపోకపోవడంతో నామ మాత్రంగా క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా పోటలకు సమాచారం అన్ని గ్రామాలకు సకాలంలో చేరలేకపోయింది. క్రీడా పోటీలలో ప్రారంభించిన జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని ఇవ్వాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, ఎంపిటిసి మ్యాకల గణేష్, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బోగ శ్రీరాములు సేవల చిరస్మరణీయం

తొర్రూరు రూరల్, మే16, ప్రభాతవార్త



ప్రజలపై సాగుతున్న దోపిడి, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన బోగ శ్రీరాములు సేవలు చిరస్మరణీయం అని సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథ ఉమ్మడి వరంగల్‌జిల్లా సహాయకార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెత్తందారుల దోపిడి విధానాన్ని ఎండగడుతూ అనేక ఉద్యమాలకు నాంది పలికాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ తన జీవితాన్ని దారపోశాడన్నారు. ఆయన ఆశయసాధనకై ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, సోమయ్య, రమేష్, జావిద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ గ్రీవెన్స్‌డే

దంతాలపల్లి, మే 16, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గ్రీవెన్స్‌డే నిర్వహించడం జరుగుతుందని సిఐ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమయ్యే ఈగ్రీవెన్స్‌లో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ హాజరవుతారని తొర్రూరు సబ్‌డివిజన్‌లోని పెద్దవంగర, నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, మరిపెడ, సీరోల్, చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ప్రజలకు ఏవైనా సమస్యలుంటే గ్రీవెన్స్‌కు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పికి విన్నవించుకొని పరిష్కరించుకోవాలని సూచించారు.

## కొనసాగుతున్న వివోఏల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :



తమ వేతనాలు పెంచాలని కోరుతూ వీవోఏలు గత 11 రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని తమ వేతనాలను 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదభీమా ఐదు లక్షలు కేటాయించాలని, ఆరోగ్య భీమా చేపట్టాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు స్వరూప, ప్రధాన కార్యదర్శి వినోద సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలని సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్ సూచించారు. మంగళవారం రౌడీ షీటర్లు, నేర ప్రవర్తన కలిగిన వ్యక్తులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతీ ఒక్కరికి తగు సూచనలు చేశారు. నేర ప్రవృత్తికి అందరూ దూరంగా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్‌లు సైతం పెడుతామని హెచ్చరించారు. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత గొడవలకు దిగినా, సమాజంలో గొడవలు సృష్టించి తీవ్ర పరిణామాలుంటాయని అన్నారు.

# అంబులెన్స్ అందజేసిన రోటరిక్లబ్

## ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క

## కోదండరామాలయ కమిటికి అభినందన

గంగారం, మే 16, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ కమిటి చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు స్పందించిన నర్సంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఒక అంబులెన్స్‌ను ఆలయ కమిటికి అందజేసారు. రూ.8 లక్షల విలువగల ఈ అంబులెన్స్‌ను ప్రజారోగ్య సేవా కార్యక్రమాలకు ఉపయోగించే లక్ష్యంతో ఆలయ కమిటికి అందజేయగా వాహనాన్ని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోదండరామాలయ ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తమ నిరంతర సేవా కార్యక్రమాలు అందిస్తున్న కోదండ రామాలయ కమటి ప్రతినిధులను అభినందించారు. వీరి సేవలను గుర్తించిన నర్సంపేట రోటరీ క్లబ్ కమిటి కోరిక మేరకు సంచార వైద్య వాహనాన్ని అందజేయడం హర్షణీయమన్నారు. రోటరీక్లబ్ గవర్నర్ తల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో కోదండ రామాలయ కమిటి ఏర్పాటు చేసుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ తమ సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్న సభ్యుల పనితీరును ప్రశంసించారు. కమిటి అధ్యక్షుడు సైప సురేష్ అభ్యర్థన మేరకు నర్సంపేట రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుడుపురి పవన్‌కుమార్, బాదం రంజిత్ ఆధ్వర్యంలో క్లబ్ నుండి అంబులెన్స్ అందజేయడం జరిగిందని, ఇదే కాకుండా గ్రామానికి వాటర్‌ప్లాంటు కూడా ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సైప సురేష్‌ను రోటరీ క్లబ్ గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క ఘనంగా సన్మానించారు. ఇదే వేదిక వద్ద ఎమ్మెల్యే సీతక్కను కూడా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు మేధా నర్సింహ, అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్, తోట వైద్యనాథ్, ఎంపిపి సరోజనజగ్గారావు, జెడ్పీటీసి ఈసం రమసురేష్, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్ర, సర్పంచ్ గొగ్గెల సుగుణ, ఇస్లావత్ బాలకృష్ణ, ఈసం సమ్మయ్య, ఉపసర్పంచ్‌లు, రోటరీక్లబ్, కోదండరామాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు



# ప్రతిఘటన పోరాటాల్లో మాధవన్న క్రియాశీల పాత్ర



గూడూరు, మే 16, ప్రభాతవార్త

సిపిఐఎంఎల్ ఎన్డీ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా కొనసాగి అమరుడైన భోగ శ్రీరాములు అలియాస్ మాధవన్న గోదావరి లోయ ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాలు ముందుకు నడిపించడంలో క్రియాశీల పాత్ర పోషించాడని ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ గ్రామంలో మంగళవారం మాధవన్న 20వ వర్థంతి సభ నిర్వహించారు. పేద ప్రజల కోసం తన తుదిశ్వాస వరకు పోరాడిన మాధవన్న ఆశయాలను చివరి వరకు కొనసాగించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాధవన్నకు విప్లవ జోహార్లు అర్పించారు. పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జోగ రణధీర్ అధ్యక్షతన జరిగిన ఈ వర్థంతి సభలో బూర్క వెంకటన్న, శ్రీశైలం, అచ్చన్న, రాజేష్, లింగన్న, నర్సయ్య, వెంకన్న, వీరస్వామి, నరసయ్య, వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

## పెద్దమోరీ తండాలో మక్కజొన్న పంట దగ్గం

కేసముద్రం, మే 16, ప్రభాతవార్త



విద్యుత్ షాట్‌సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మక్కజొన్న చేను దగ్గమైన సంఘటన మండలంలోని పెద్దమోరితండాలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన గుగులోతు బాల అనే కౌలురైతు మూడెకరాల భూమిలో మక్కజొన్న సాగు చేస్తున్నాడు. అతని పక్కనే కల్వల గ్రామానికి చెందిన దేవరబోయిన రవికుమార్ కూడా తన ఎకరం భూమిలో మక్క సాగు చేస్తున్నాడు. కాగా వీరి పంట చేలు పైనుండి వెళ్లిన విద్యుత్ తీగలు గాలికి ఒకదానికి ఒకటి తాకి మంటలు చెలరేగి పంట చేనుపై పడడంతో పంట మొత్తం దగ్గమైపోయింది. విశయం తెలుసుకున్న రైతులు హుటాహుటిన తమ చేల వద్దకు పరుగులు తీసారు. చేతికొచ్చిన పంటంతా కాలిపోవడంతో బోరున విలపించారు. ఈ ప్రమాదంలో రూ.3 లక్షల మేర నష్టం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం ఈ రైతులను నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## లక్ష్మీదేవిపేట సంతలో విఎస్ఆర్ ఆర్గానిక్ కూరగాయలు



వెంకటాపూర్, మే 16, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట సంతలో విఎస్ఆర్ ఆర్గానిక్ కూరగాయలు విక్రయిస్తున్నారు. మండలంలోని బూర్గుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆకులోని పల్లె గ్రామానికి చెందిన రైతు ఆకుల లింగయ్య గత కొద్ది నెలల నుండి ఆర్గానిక్ కూరగాయలు సాగుచేస్తూ ప్రజలకు నాణ్యమైన కూరగాయలు విక్రయిస్తున్నారు. ఎలాంటి ఫెస్టిసైడ్ లు స్ప్రే చేయకుండా సహజ సిద్ధంగా కూరగాయలను పండిస్తున్నారు. విఎస్ఆర్ ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తున్నట్లు ఆయన ప్రభాతవార్తతో తెలిపారు. ప్రస్తుతం సోరకాయ, బెండకాయ, గోరు చిక్కుడు కూరగాయలు సాగుచేస్తున్నానని, ఈ కూరగాయలతో ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పిహెచ్‌సి సిబ్బంది అవగాహన ర్యాలీ



గూడూరు, మే 16, ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ బారిన పడకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరాలను, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, డెంగూ కారక దోమలు వ్యాప్తి చెందకుడా ఉండేందుకు రోజుల కొద్ది ఇళ్లల్లోని పాత్రలు, గాబులు, పాత కూలర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇఒ లోక్యానాయక్, సూపర్‌వైజర్ గణేష్‌లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మురళీనాయక్



గూడూరు, మే 16, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు హేముతండాకు చెందిన ధర్మసోత్ శంకర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ మంగళవారం పరామర్శించారు. శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కిషన్‌రెడ్డి, బొప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, నగేష్, రాజిరెడ్డి, వార్డు సభ్యుడు హెచ్ శివ, వెంకట్రాంనర్సయ్య, గుగులోతు భీము, సురేష్, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి మృతి

కేసముద్రం, మే 16, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ పట్టణానికి చెందిన బొల్లం నాగేశ్వర్‌రావు చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలులో హైదరాబాద్ వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడి మృతి చెందాడు. మృతుడికి ఒక పాప, బాబు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్‌కు తరలించారు.

## కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఆదాయం కోటి 30 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ రకాల టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆలయానికి రూ. ఒక కోటి 30 లక్షల 43 వేల 525 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇందులో భక్తులు దీక్షల విరమణ ద్వారా రూ. 27 లక్షల 46 వేల 100, కేశఖండనం టికెట్ల ద్వారా రూ. 8 లక్షల 73వేల 150, ప్రత్యేక దర్శ. 63 లక్షల 69వేల 720, పులిహోర ప్రసాదం ద్వారా రూ. 12 లక్షల 14వేల 25సమకూరినట్లు ఈవో వెంకటేష్ తెలిపారు.

## సిఎం కేసీఆర్‌తోనే పంచాయతీరాజ్‌శాఖ బలోపేతం




### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, మే 16, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు బలోపేతం అయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రూ.20లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించిన పంచాయతీరాజ్ సభ్‌డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అనేక పరిపాలన సంస్కరణలు తీసుకొచ్చారని, పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేశారన్నారు. శాఖలో అనేక సంవత్సరాలుగా మూలనపడ్డ పదోన్నతులు కల్పించాడని, ఏర్పడ్డ ఖాళీలను భర్తీచేశాడన్నారు. గత 75ఏండ్లుగా జరుగని అభివృద్ధి సిఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపించారన్నారు. పల్లెప్రగతి కార్యక్రమం వల్ల పల్లెలు మౌళిక సదుపాయాలను సంతరించుకొని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా గ్రామాల్లో నిధులు, విదులు అందాయన్నారు. ఆర్థికసంఘం నిధులలో గ్రామపంచాయతీలకు 85శాతం, మండల పరిషత్‌లకు 10శాతం, జిల్లాపరిషత్‌లకు 5శాతం అందేలా చేసింది కూడా సిఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రఘువీరారెడ్డి, ఈఈ సురేశ్, డిసి ప్రసన్నకుమార్, ఎఈలు సురేష్, యుగంధర్, ఎండిఓ, ఎమ్మార్వో, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి, సహకార మార్కెటింగ్ శాఖమాత్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డీజీపీ అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, పోలీస్‌శాఖ ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్‌ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ అధికారులతో వీడియో సమవేశం నిర్వహించగా సమీకృత జిల్లా కలెక్టర్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య డీసీపీ సీతారాంతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పత్తి నకిలీ విత్తనాలను బట్టసంచులలో తీసుకుని వస్తున్నారని, హెచ్‌టి కాటన్ పట్ల చట్టబద్ధమైన ఆమోదం లేదని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, తనిఖీ సమయంలో టెస్ట్‌కిటన్స వెంట ఉంచుకోవాలని, రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించేలా చూడాలని తెలిపారు. జిల్లాలో మూడు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అందులో వ్యవసాయ, పోలీస్ సంబంధిత సిబ్బంది ఉంటారని తెలిపారు. మన రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి సూచనల ప్రకారం వచ్చే వానాకాలం వివిధ పంటలు కింది అవసరాల కోసం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఉన్న టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తు అనుమానిత ప్రదేశాలలో వెంటనే శాంపిల్స్ చెక్‌చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విత్తన డీలర్లు దుకాణాల్లో తప్పనిసరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, విత్తనాల



విక్రయ బిల్లు పూర్తి వివరాలతో అందించాలని, స్టాక్ రిజిష్టర్ నిర్వహణ, ఫారం డి సమర్పణ, లైసెన్స్ రెన్యువల్ చేయడం, షాపు మార్పు వివరాలు లైసెన్స్‌లో నమోదు వంటి అంశాలపై అధికారులు విత్తన డీలర్లకు, వ్యాపారస్తులకు సమాచారం అందించి సవరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీల సమయంలో గడువు తేదీ ముగిసిన విత్తనాలు అమ్మడం, లైసెన్స్ లేకుండా విక్రయాలు చేపట్టడం, హెచ్‌టి పత్తి విత్తనాల అమ్మకం, లైసెన్స్ ఇతరులకు అందించి విక్రయాలు చేపట్టడం, నకిలీ విత్తనాలు ఉండటం వంటి అంశాలపట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో రైతులనుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వ్యవసాయశాఖ అధికారి 9963402109 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు

### నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలి

### ఈ నెల 19 రైతు అవగాహన సదస్సులుత

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మే 16, ప్రభాతవార్త :**

ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్స్ ఫోర్స్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌లు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని తెలిపారు. తెలంగాణ విత్యన అవసరాలలో దాదాపు 60 శాతం మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి తెలంగాణ రాష్ట్రం విత్తన బండారంగా ఆవిర్భవించిందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, ఇతర రాష్ట్రాల నుండి నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అధికారులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టడంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. పత్తి నకిలీ విత్తనాలు బట్ట సంచుల్లో తీసుకొని వస్తున్నారని, హెచ్.టి కాటన్ పట్ల చట్టబద్ధమైన ఆమోదం లేదని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, తనిఖీ సమయంలో టెస్ట్ కిట్స్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి సూచనల మేరకు వచ్చే వానాకాలంలో వివిధ పంటలకు గాను 8 లక్షల క్వింటాల్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఉన్న టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేంత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. విత్తన డీలర్లు తమ దుకాణాల్లో తప్పనిసరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, విత్తనాల విక్రయా బిల్లు పూర్తి వివరాలతో రైతులకు అందించాలని, స్టాక్ రిజిష్టర్ నిర్వహణ, ఫారం డి సమర్పణ, లైసెన్స్ రెన్యువల్ చేయడం, షాపు మార్పు వివరాలు లైసెన్స్‌లో నమోదు వంటి అంశాలపై అధికారులు విత్తన డీలర్లకు, వ్యాపారస్తులకు సమాచారం అందించి సవరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయంతో ఉంటూ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఫర్టిలైజర్ షాపును వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో మిర్చి, వరి విత్తనాల పట్ల వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు అవగాహన సదస్సులు ఈ నెల 19 న రైతు వేదికల్లో నిర్వహించాలని, పోలీస్ శాఖ నుండి సిఐ, ఎస్ఐలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 184 ఫర్టిలైజర్ షాపులకు ప్రతిరోజు మ్యాండేటరీగా ట్రేడర్స్ షాపులు వివరాలు గ్రూపుల్లో తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, వ్యవసాయ శాఖ కో ఆర్డినేటర్ శ్రీపాల్, ఎంఓఎలు జితెందర్ రెడ్డి, పి.హరిధర్, ఏఓ కళ్యాణి, బి. వినయ్, సుప్రజన్న జ్యోతి తధితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని కట్టడాలను తొలగిస్తాం

### జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మే16, ప్రభాతవార్త**



భవనాలు నిర్మించుకునేవారు ముందస్తుగా అనుమతులు పోందాలని, అనుమతులు లేని కట్టడాలను తొలగిస్తామని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. సంబంధిత అధికారులు టీంగా ఏర్పడి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జీవో 58ని దృష్టిలో పెట్టుకొని మిగతావాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతుల్లేని కట్టడాలకు విద్యుత్ సౌకర్యాలుకాని, త్రాగునీటి కనెక్షన్‌లు గాని ఇవ్వరాదన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, మున్సిపల్ కమీషనర్‌లు ప్రసన్నరాణి, రాజు, కుమార్, తహశీల్దార్లు రాంప్రసాద్, స్వాతి, బిందు, ప్రసాద్, ఇమ్మానియెల్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

### డెంగ్యూ వ్యాధి నివారణకు కృషిచేయాలి

### డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య



**ములుగు, మే 16, ప్రభాతవార్త :**

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో మంగళవారం ములుగు పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డా. అప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎక్కువగా పగటిపూట ఏడిస్ దోమలు కుట్టడం వల్ల వస్తుందని, ఈ జ్వరం వచ్చిన వారికి తీవ్రమైన వేడితో కూడిన జ్వరం, భరించలేని తలనొప్పి, కునుగుడ్లు కదిపితే నొప్పి పెట్టడం, చర్మంపై దద్దుర్లు, జ్వరం 3 నుండి 5 రోజుల వరకు ఉంటుందని, కండరాలు, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలు ఇంటిలోకి రాకుండా కిటికీలకు, తలుపులకు మెష్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిద్రించేటప్పుడు దోమ తెరలను వాడాలని, దోమల నివారణకు వేపాకు పొగను ఉపయోగించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, ఏడిస్ దోమలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవీందర్, డెమో తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, సంపత్ రావు, డిపిఏమో సాంబయ్య, హెచ్.ఈ సంపత్, భాస్కర్ రాయిని గూడెం, వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని మిల్స్ కాలనీ మైదానంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్స్ లాల్ బహదూర్ స్టేడియం,హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న 3 రోజుల సమ్మర్ క్యాంపులో భాగంగా మంగళవారం క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మట్టేవాడ సిఐ వెంకటేశ్వర్లు, ఇంతెజార్ గంజ్ సీఐ మల్లేష్ యాదవ్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి విచ్చేసి వీరు పోటీలలో భాగంగా కబడ్డీ, వాలీబాల్ ఆటలు ఆడటంతో క్రీడ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటమే కాకుండా స్నేహ సంబంధాలను కూడా పెంపొందిస్తాయనీ ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కప్ 2023ని మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడా పోటీలో 15 సం. నుండి 36 సంవత్సరాలు వరకు స్త్రీ,పురుషులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడా కోచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.